నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
బుధవారం | డిసెంబర్ 25, 2024 | www.navatelangana.com

అద్భుతమైన చిత్రాలను దేశానికి అందించిన శ్యాం బెనెగల్

● ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం.. శ్యాం బెనెగల్‌కు బుక్ ఫెయిర్ నివాళి



నవతెలంగాణ-ముషీరాబాద్

శ్యాం బెనెగల్ అద్భుతమైన చిత్రాలను దేశానికి అందించారని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మంగళవారం ఇంద్ర పార్క్ ఎన్టీఆర్ స్టేడియంలో కొనసాగుతున్న హైదరాబాద్ బుక్ ఫెయిర్ లో లెజెండరీ డైరెక్టర్ శ్యాం బెనెగల్‌కు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం పాల్గొని భారతీయ సినిమాకి శ్యాం బెనెగల్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు కవి యాకూబ్, సెక్రెటరీ వాసు, ఉపాధ్యక్షులు బాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ హైదరాబాద్‌లోనే చదువుకుని ఆ తర్వాత సినిమా రంగంలో అడుగుపెట్టి శ్యాం బెనెగల్ అద్భుతమైన చిత్రాలను దేశానికి అందించారు. ఆయనకు హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఘన నివాళి అర్పిస్తుందన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ఇంత ప్రస్తా కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రారంభోత్సవాన్ని కార్పొరేటర్ బీ.పద్మా వెంకట్‌రెడ్డితో కలిసి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సంఘటితమై, స్వచ్ఛందంగా నిధులను సమకూర్చుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల న్నారు. దొంగతనాలు, చైన్‌స్నాచింగ్, ఇతర నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, నాయకులు రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయండి



నవతెలంగాణ-ముషీరాబాద్

ఈనెల 28న సుందర విజ్ఞాన కేంద్రంలో జరిగే రెండు న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయాలని పార్టీల నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జేవీ.చలపతిరావు, పీఓడబ్ల్యు జాతీయ నాయకులు సంధ్య, ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, అరుణ, అనురాధలు మాట్లాడు తూ విప్లవకారుల ఐక్యత రెండు న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభ 28న జరుగుతుందని దీనికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ప్రధాన వక్తగా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి దర్శన్ సింగ్ ఖట్కర్ హాజరై తారని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలను అమలు చేస్తూ ప్రజల మధ్య ఉన్న సోదర భావాన్ని దెబ్బతీస్తుందన్నారు. గత పదేండ్లుగా కార్పొరేట్ విధానాలను అవలంభిస్తూ దేశ సహజ సంపద నంతా దోచిపెట్టిందన్నారు. దేశంలో ఆకలి, అసమానతలు, నిరుద్యోగం, హక్కుల హనన, ప్రశ్నించే వారిని అణిచివేయడం నిత్య కృత్యంగా జరుగుతుందన్నారు. కష్ట కాలంలో దేశంలో ఉన్న విప్లవకారులు అంతా ఐక్యమై ప్రజల తరపున పోరాటం చేయాలన్నారు. నక్సల్ బరి, శ్రీకాకుళం, గోదావరిలోయ పోరాటాల ప్రేరణతో ఏర్పడిన న్యూడెమోక్రసీ పార్టీ ప్రజల తరపున పోరాడిన ఘనమైన చరిత్ర ఉందన్నారు. వీరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని కాంక్షించారన్నారు. అమరవీరుల ఆశయ సాధనకు రెండు న్యూడెమోక్రసీ పార్టీలు ఐక్యమవుతున్నాయన్నారు. భవిష్యత్తులో విప్లవకారులందరినీ ఐక్యం చేసి బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు జి.అనసూయ, భారతి ఐఎఫ్‌టీ యు గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి శివబాబు, మల్లికార్జున్, యాదన్న, పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు పీ.మహేష్, ప్రధాన కార్యదర్శి పోడపంగి నాగరాజు, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కాంచనపల్లి శ్రీనివాస్, అధ్యక్షులు గడ్డం శ్యామ్, ఉస్మానియా యూనివర్సిటీ పీడీ ఎస్‌యు నాయకులు ఆసిఫ్, గౌతమ్, తీగల శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

బుక్ ఫెయిర్‌లో పలు పుస్తకాల ఆవిష్కరణలు





ది హిస్టరీ ఆఫ్ తెలంగాణ పీపుల్స్ ఆర్మ్డ్ ఫోర్స్ పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-ముషీరాబాద్

దేవులపల్లి వెంకటేశ్వరరావు రాసిన ది హిస్టరీ ఆఫ్ తెలంగాణ పీపుల్స్ ఆర్మ్డ్ ఫోర్స్ పుస్తకావిష్కరణ హైదరాబాద్ బుక్ ఫెయిర్ వేదికగా జరిగింది. ఈ పుస్తకాన్ని ప్రముఖ రచయిత నిఖిలేశ్వర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బుక్ ఫేర్ అధ్యక్షుడు కవి యాకూబ్, జి. సత్యనారాయణ రెడ్డి, కే.వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ వేదికగా పాణి నవల 'అనేక వైపుల' పుస్తకావిష్కరణలో బి.అనురాధ, ఎస్. వేణుగోపాల్, ఏ.కే. ప్రభాకర్ పాల్గొన్నారు. వక్తలు - రచయిత బి. అనురాధ వీక్షణం సంపాదకులు ఎస్.వేణుగోపాల్, రచయిత ఏకే. ప్రభాకర్ హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి - విరసం రాము అధ్యక్షత వహించారు.

అంబేద్కర్ దిన చర్య పుస్తకమే నన్ను బతికించింది

ప్రముఖ వాగ్గేయ కారుడు జయరాజు

అంబేద్కర్ దిన చర్య పుస్తకమే నన్ను బతికించిందని ప్రముఖ వాగ్గేయ కారుడు జయరాజు అన్నారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో పుస్తకస్ఫూర్తి రెండో సెషన్‌లో ప్రముఖ ప్రజా వాగ్గేయ కారుడు జయరాజు, పలువురు చిత్రకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. నన్ను ప్రభావితం చేసిన పుస్తకం అంబేద్కర్ దినచర్య.. ఒక పుస్తకం మనిషిని ఎలా జీవింపచేస్తుందని చెప్పడానికి ఈ పుస్తకం నిదర్శనం.. నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. చదువుతున్నంతసేపు పులకించి, పరవశించిపోయాను. అంత స్ఫూర్తి నింపింది ఆ పుస్తకం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిస్ట్ నర్సింగ్, కూరెళ్ళ శ్రీనివాస్, అన్నవరం శ్రీనివాస్, జయరాజ్, సత్య బిరుదురాజు పాల్గొని వాళ్ళకి నచ్చిన పుస్తకాల గురించి వివరించారు.

రియల్ ఎస్టేట్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా..

● ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్
● అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరామ్ హామీ ఇచ్చారు. ఎం జె మార్కెట్ తెలంగాణ జన సమితి పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ.. సుమారు 20 శాతం యువత ఉపాధి పొందుతున్న రియల్ ఎస్టేట్ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని ఆదిశగా మీరు చేసే సూచనలను ప్రభుత్వానికి నివేదిస్తానన్నారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న అన్ని రకాల రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు సంస్థలు సభ్యులుగా చేరాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల కమిటీలను ఏర్పాటు చేసి అసోసియేషన్‌ను బలోపేతం చేద్దామన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం.నరసయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని గుర్తిస్తూ వ్యాపారస్తులకు ఏజెంట్లకు గుర్తింపు కార్డులను ఇవ్వాల ని రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేస్తున్న పేద అసోసియేషన్లకు ఆరోగ్య కార్డులు అందజేయాలని కోరారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉండి వివిధ రంగాలలో సమాజ సేవ చేస్తున్న గ్రేటర్ ప్రాజెక్ట్స్ ఎండి.సయ్యద్ ఇమామ్, కరుణాకర్లకు అసోసియేషన్ తరపున జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ది రాజు, శ్రీధర్, కార్యదర్శులు లక్ష్మణరావు, బొమ్మ వెంకటేశ్వర్లు, అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రహీముద్దీన్ రవీందర్ గౌడ్ , రియాజ్, కాటేపల్లి జనార్ధన్ ,సెల్ వెంకన్న, నిర్మలారెడ్డి ,సుజాత ,వనజ,, రాజిరెడ్డి, సంతోష్, కరుణాకర్, పేరం వెంకటేశ్వర యాదవ్, తివారి, వెంకటేష్ గౌడ్, జైపాల్ రెడ్డి, కాకునూరు సుధాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ గుట్టలను లావణ్య పట్టా అంటూ దబాయింపు'

● గుట్ట పక్కన రైతుల పొలాలు ఎండిపోతున్నా పట్టించుకోని తహసీల్దార్
● కాంగ్రెస్ సీనియర్ నేత, శివనేనిగూడెం మాజీ సర్పంచ్ దేవనక దేవేందర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రభుత్వ గుట్టలను లావణ్య పట్టా భూమి అంటూ దబాయిస్తూ తహశీల్దార్ కృష్ణయ్య భూ కబ్జాదారులతో కుమ్మక్కై సమస్యను ప్రక్కదారి పట్టిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత, శివనేనిగూడెం మాజీ సర్పంచ్ దేవనక దేవేందర్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, శివనేనిగూడెం (చిట్యాల మున్సిపాలిటీ పరిధి)లోని సర్వే నెం.34లోని 18 ఎకరాల 12 గుంటల ప్రభుత్వ భూమిలోని సుమారు 3 ఎకరాల మహా లింగస్వామి గుట్టను పూర్తిగా ధ్వంసం చేశారని ఆరోపించారు. ఈ విషయాన్ని ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి, ఎమ్మార్వో కృష్ణయ్యకు ఫోన్ చేసి కబ్జాదారులకు నోటీసులు ఇచ్చి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆయ నకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఆర్డీఓ ఆదేశాలను ఎమ్మార్వో బేఖాతరు చేసి, ఆర్ఐ, సర్వేయర్ తో కలిసి భూ కబ్జాదారులతో కుమ్మక్కై, వారికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. గుట్ట ప్రక్కన రైతుల పొలాలు ఎండిపోతున్న రైతులు బాట చూపెట్టమని తహశీల్దార్ ను అడిగితే ఎస్సీ, ఎస్టీ మహిళలను పెట్టి తిట్టిస్తూ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. స్థానిక తహశీల్దార్, ఆర్ఐ, సర్వేయర్ కబ్జాదారులతో కుమ్మక్కై కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమిని గండి కొడుతున్నారని ఆరోపించారు. ఈ గుట్టలు లావణ్య భూమి పట్టా అయితే ఆ భూమికి సరిహద్దులు చూపెట్టరా అని, పాడి సర్వే సర్టిఫికెట్ లేకుండా అసైన్డ్ కమిటీ తీర్మానం లేకుండా వాళ్ల వద్ద ఎలాంటి సర్టిఫికెట్ లేకుండా, గుట్టను సేద్యం చేసుకొమ్మని ఏ విధంగా పర్మిషన్ ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో వెంటనే జిల్లా కలెక్టర్ శివనేనిగూడెం గ్రామాన్ని సందర్శించి, దీనిపై ఒక కమిటీ వేసి నిజనిజాలు తేల్చాలని కోరారు. ఈ విషయాన్ని రెవిన్యూ ప్రిన్సిపాల్ సెక్రెటరీ, జిల్లా కలెక్టర్‌లకు రిజిస్టర్డ్ పోస్ట్ పంపినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై వెంటనే స్పందించి స్థానిక తహసీల్దార్, ఆర్ఐ, సర్వేయర్, భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకొని, స్థానిక రైతుల పంట పొలాలు ఎండిపోకుండా తగు న్యాయం చేయాలని ఆయన కోరారు.

విద్యార్థులు పరిశోధనల వైపు దృష్టిసారించాలి

తెలంగాణ ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్ ప్రొఫెసర్ ఎస్.కె. మహమ్మూద్



నవతెలంగాణ-ముషీరాబాద్

దేశ ఆర్థికాభివృద్ధిలో భాగంగా విద్యార్థులు పరిశోధనల వైపు ముందుకు సాగాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్ ప్రొఫెసర్ ఎస్.కె. మహమ్మూద్ అన్నారు. జ్ఞానాన్ని పెంచుకున్నప్పుడే అది మన అభివృద్ధికి దోహద పడుతుందని సూచించారు. బాగ్‌లింగంపల్లిలోని సుందర య్య విజ్ఞాన కేంద్రంలో అవంతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో టెక్ స్టార్మ్ 2024 పేరిట అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ ఎస్.కె. మహమ్మూద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య మంచి సంబంధాలను మెరుగుపరుచుకోవాలన్నారు. అప్పుడే వారిలో నైపుణ్యత పెరుగుదలకు దోహదపడుతుందన్నారు. ప్రతిభ ఎవరి సొత్తు కాదని తాము ఎంచుకున్న రంగంలో నైపుణ్యతను సాధిస్తే మంచి భవిష్యత్తు ఉంటుం దన్నారు. ప్రతి విద్యార్థి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకుంటే ప్రపంచ వ్యాప్తంగా మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. అవంతి విద్యా సంస్థల చైర్మెన్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ కళాశాలలో చదివే విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్ ద్వారా ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.నరేష్‌రెడ్డి, ప్రొఫెసర్ డి.కరుణసాగర్, జితేందర్సింగ్, ప్రొఫెసర్ ఎన్. కిషోర్‌కుమార్, ప్రొఫెసర్ కె.శ్యామల, శ్రీనివాస్ నామాల, కళాశాల హెచ్ఎర్ డైరెక్టర్ డాక్టర్ వై. జయప్రద, ప్రిన్సిపల్స్ ప్రొఫెసర్ వి.అప్పారావు, డాక్టర్ ఎస్.అప్పారావు, డాక్టర్ జి.రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆర్టీసీ పోర్టర్స్‌కు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలి

● తెలంగాణ ఆర్టీసీ పోర్టర్స్ రాష్ట్ర అధ్యక్షులు కే.మారుతి



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ ఆర్టీసీ పోర్టర్స్‌కు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ ఆర్టీసీ పోర్టర్స్ రాష్ట్ర అధ్యక్షులు కే. మారుతి అన్నారు. ఈ మేరకు మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఆర్టీసీ పోర్టర్స్ రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు కే.మారుతి హాజరై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెండు వేల మంది ఆర్టీసీ కార్గో సర్వీస్ లో పని చేసే పోర్టర్స్ కు గత ప్రభుత్వం హయాంలో 0 నుంచి 10 కేజీల సర్వీస్ లోడింగ్ అన్‌లోడింగ్‌కు రూ.10లు ఉన్న చార్జీలను రూ.7.5లకు కుదించారని వెంటనే రూ.10లకు పెంచాలని కోరారు. హమాలీలకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలన్నారు. విశ్రాంతి తీసుకోవడానికి ఆశ్రమం సదుపాయం కల్పించి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. గతంలో ఉచిత బస్సు పాస్ సౌకర్యం ఉండేదని ప్రస్తుతం బస్ పాస్ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గతంలో మాదిరిగా ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆర్టీసీ రిక్రూట్మెంట్‌లో 10 శాతం రిజర్వేషన్ హమాలీలకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జన్ భాస్కర్, సత్యనారాయణ, కోఆర్డినేటర్ శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు నరేష్, వేణు, అశోక్ గంగాధర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

సెయింట్ మార్క్స్ బాయ్స్ టౌన్ హైస్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-ధూల్‌పేట్

మానవాళికి శాంతి, సంతోషం పంచడానికి భూలోకానికి విచ్చేసిన ప్రభువు కుమారుడు యేసు క్రీస్తు అని బాయ్స్ టౌన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ షోరెడ్డి అన్నారు. పాఠశాలలో మినీ క్రిస్మస్‌ను నిర్వహించారు. మొదటగా విద్యార్థులు క్రీసు గీతాలు ఆలపించారు. పాఠశాలలో యేసు పుట్టుక వృత్తాంతాన్ని తెలిపే గుడిసెను అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రిస్మస్ అనేది లాటిన్ పదమని, క్రిస్మస్ భగవంతుడు లోకం కోసం తన కుమారున్ని త్యాగం చేయడం అనే అర్థం వస్తుందన్నారు. సర్వ మానవులు సుఖం, సంతోషంతో గడపాలని, మీరు మీ తోటివారిని, ఇతరులను ప్రేమించండి, శాంతిని కల్పించాలనే బోధనలు చేశారన్నారు. క్రిస్మస్ పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో పాఠశాల సీబీఎస్ఈ విభాగం ప్రిన్సిపాల్ బ్రదర్ ఎడ్వర్డ్ రాజ్, మీడియా ఇన్‌చార్జి ఓంప్రకాశ్ దిల్లికర్, తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ అధ్యక్షునిగా పీవీ నిరంజన్‌రెడ్డి ఎన్నిక చట్టబద్ధమే

● ప్రస్తుత అధ్యక్షులు వివేక్ వేసిన నోటిఫికేషన్ చెల్లదు
● వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు వి. నాగభూషణం



నవతెలంగాణ-ముషీరాబాద్

వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షునిగా పీవీ నిరంజన్‌రెడ్డి ఎన్నిక చట్టబద్ధమేనని వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు వి. నాగభూషణం అన్నారు. ఈ నెల 22న ఆదివారం వందలాది మంది సభ్యులతో జరిగిన సర్వసభ్య సమావేశంలో నిరంజన్‌రెడ్డిని ఎన్నుకోని అందరూ సంతకాలు కూడా చేశారని తెలిపారు. క్లబ్ బైలాస్ ప్రకారం నిర్వహించిన నిరంజన్ ఎన్నిక చట్టబద్దంగా చెల్లుతుందని పేర్కొన్నారు. మంగళవారం సుందరయ్య పార్కులో క్లబ్ మాజీ అధ్యక్షులు ఎస్ రమేష్ రెడ్డి, శైలజామోహన్, అంబంటి శ్రీనివాసరెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ.. ప్రస్తుత అధ్యక్షుడు ఆర్.వివేక్ ఏక పక్ష నిర్ణయంతో వేసిన ఎన్నికల నోటిఫికేషన్ చెల్లదని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల నోటిఫికేషన్ అనేది చెల్లాలంటే సర్వసభ్య సమావేశంలో ప్రత్యేకంగా ఎన్నికల కమీషన్‌ను ఏర్పాటు చేసుకోని వారి ద్వారా నోటిఫికేషన్ జారీ చేయాల్సిండగా వివేక్ ఒక్కరే ఏకపక్షంగా నోటిఫికేషన్ జారీ చేశారని తెలిపారు. కొంతమంది ప్రోత్సాహంతో తప్పుడు నోటిఫికేషన్లు ఇచ్చి క్లబ్ సభ్యులను గందరగోళానికి గురిచేయడం సరైంది కాదన్నారు. కనీసం ముందుగా ఎలాంటి ప్రకటనలు చేయకుండా ఓటర్ లిస్టును కూడా ప్రకటించకుండా ఏకపక్షంగా నోటిఫికేషన్ జారీ చేయడం పలు విమర్శలకు దారి తీస్తుందన్నారు. క్లబ్ నిబంధనల ప్రకారం వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు రామానందం సమక్షంలో పీవీ నిరంజన్ రెడ్డి ఎన్నికను వందలాది మంది సభ్యుల హర్షధ్వానాల మధ్య ప్రకటించడం జరిగిందన్నారు. జనవరి మొదటి తారీ కు నుంచి ఆయన పదవి బాధ్యతలు చేపట్టబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు పి.రాజు, సభ్యులు టి.స్కైలాబ్‌బాబు, మనోహర్‌రెడ్డి తదితరులున్నారు.

'బుక్ ఫెయిర్‌లో అరుణిమ, త్రికాల నవలల ఆవిష్కరణ, పరిచయ సభ'

● హాజరుకానున్న ప్రముఖ రచయితలు, సీనియర్ జర్నలిస్టులు, సామాజికవేత్తలు
● రచయిత డాక్టర్ సంధ్య విప్లవ్




నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఈ నెల 27న లోయర్ ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ స్టేడియం హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లోని తోపుడు బండి సాదిక్ వేదిక వద్ద తాను రచించిన రెండు చారిత్రాత్మక అరుణిమ, త్రికాల నవలల ఆవిష్కరణ, పరిచయ సభను ఘనంగా నిర్వహిస్తు న్నట్లు రచయిత డాక్టర్ సంధ్య విప్లవ్ తెలిపారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్యక్రమ బ్రోచర్ ను డా.హరికాంత్ తో కలిసి ఆమె ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ సంధ్య విప్లవ్ మాట్లాడుతూ 27న సాయంత్రం 4 గంటలకు రచయిత్రి హస్మిత పబ్లికేషన్స్ బండారు విజయ సభాధ్యక్షతన "అరుణి మ" నవలను, బీసీ కమిషన్ మాజీ చైర్మెన్, సామాజిక తత్త్వవేత్త బి.ఎస్.రాములు ఆవిష్కరిస్తారని తెలిపారు. ముఖ్య వక్తలుగా కోఠి సిటీ కాలేజీ తెలుగు శాఖ హెచ్ఓడి డా.కోయి కోటేశ్వర్ రావు, సామాజిక ఉద్యమకారిణి, పీఓడబ్ల్యూ సంధ్య, వీక్షణం పత్రిక వ్యవస్థాపకులు, ప్రముఖ రచయిత, జర్నలిస్ట్ ఎన్. వేణుగోపాల్, ప్రారంభ పలుకులు రచయిత్రి, బాలోత్సవ్ నిర్వాహకురాలు రాధ రుక్మిణి పాల్గొంటారని తెలిపారు. రాత్రి 8 గంటలకు రచయిత్రి, సాహిత్య విమర్శకురాలు ప్రొఫె కుమారి రచన శృంగవరపు సభాధ్యక్షతన 'త్రికాల' నవల ఆవి ష్కరణ, పరిచయ సభకు ముఖ్య వక్తలుగా ప్రముఖ రచయి ఎత, సీనియర్ జర్నలిస్ట్, ఏపీ జర్నలిజం కాలేజీ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ చందర్, హెచ్ఓడి తెలుగు శాఖ ఓయూ, ఓయూ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ.సీ.కాశీం ముఖ్య వక్తలుగా హాజరవుతారని తెలిపారు. జోగిని వ్యవస్థపై తాను రచించిన త్రికాల నవలకు ప్రోత్సహక నవలా పురస్కారం అందుకుంద న్నారు. వేల ఏండ్ల అణచివేతను భారతీయ స్త్రీలు ఎలా ఎదు ర్కొన్నారనేది ఈ నవల సారాంశం అని పేర్కొన్నారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో తాము పాల్గొన్న నేపథ్యం లో రచనలకు బీజం పడిందని ఆమె పేర్కొన్నారు.

తారతమ్యాలు లేని సమాజాన్ని నిర్మించాలని కలలు కన్న సాయిబాబా

● 'నువ్వెళ్ళిన దారిలో' పుస్తకావిష్కరణలో వక్తలు

నవతెలంగాణ-ముషీరాబాద్



తారతమ్యాలు లేని సమాజాన్ని నిర్మించాలని సాయిబాబా కలలు కన్నారని పలువురు వక్తలు తెలిపారు. మంగళవారం ఇంద్ర పార్క్ ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో జి.ఎన్. సాయిబాబా స్ఫూర్తి కవిత్వం, "నువ్వెళ్ళిన దారిలో" పుస్తకావిష్కరణ జరిగింది. ఈ పుస్తకం వైష్ణవి శ్రీ సంపాదకత్వంలో వెలువడింది. గూడూరు సీతా మహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జి.ఎన్. సాయిబాబా సహచరి ఎ ఎస్. వసంత కుమారి పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అరణ్య కృష్ణ, ఎన్.వేణుగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎ.ఎస్ వసంతకుమారి మాట్లాడుతూ తారతమ్యాలు లేని సమాజాన్ని నిర్మించాలని సాయిబాబా కలలు కన్నారు. సాయిబాబాని స్మరించుకుంటూ తీసుకొచ్చిన ఈ కవితల పుస్తకాన్ని చదివాకా సాయిబాబా ఇంకా మనమధ్యే ఉన్నాడు అనిపిస్తుందని భావోద్వేగానికి గురయ్యారు. అరణ్య కృష్ణ మాట్లాడుతూ రాజ్యహింసలో భాగంగానే సాయిబాబా దూరమయ్యారు. ఆ ఆగ్రహమంతా ఈ కవితల్లో కనిపిస్తాయనన్నారు. ఎన్. వేణుగోపాల్ మాట్లాడుతూ సాయిబాబా తన జీవితం అంతా ప్రజల కోసం, ఆదివాసుల కోసం జీవించాడు. సాయిబాబా జీవితం ఎంత ఉజ్వలంగా సాగిందో, ఆయన మరణానంతరం కూడా అంతే మహోజ్వలంగా సాగుతోందన్నారు. సంపాదకురాలు వైష్ణవి శ్రీ మాట్లాడుతూ సాయిబాబా నడిచిన దారి ముళ్ళదారి అయినా చాలా ఇష్టంగా నడిచారన్నారు.


అమిత్ షాను పదవీ నుంచి బర్తరఫ్ చేయాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

పార్లమెంట్‌లో బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను పదవీ నుంచి వెంటనే బర్తరఫ్ చేయా లని కోరుతూ టీపీసీసీ అధ్యక్ష లు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుండి హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయంకు వరకు నిర్వహించిన ర్యాలీలో గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోషామహల్ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ ఖదీర్, ముంద్రాయి శ్రీనివాస్, నర్సింహ, నేత యోగి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు లోకల్ మెరిట్ లిస్ట్‌ను విడుదల చేయాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

లోకల్ మెరిట్‌తో తెలంగాణలో సీట్లు పొందేలా వైద్య విద్యార్థులకు లోకల్ మెరిట్ లిస్ట్‌ను విడుదల చేసి రాష్ట్ర వైద్య విద్యార్థులను ఆదుకోవాలని కాళోజీ వైద్య విశ్వవిద్యాలయం పాలకమండలికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఐఎంఎ తెలం గాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దువ్వూరు ద్వారకానాథరెడ్డి, సెక్రటరీ డాక్టర్ అశోక్‌లు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా నీట్ పీజీ కౌన్సిలింగ్ 2024-25కి సంబంధించి ఆల్ ఇండియా కోటాలో రెండు రౌండ్లు పూర్తయ్యా యని, కానీ మెరిట్ లిస్ట్ లేనందున తెలంగాణ రాష్ట్ర వైద్య విద్యార్థులు కనీసం రాష్ట్రంలో మంచి కాలేజీల్లో సీట్లు పొందలేక పోతున్నారని తెలిపారు. ఈ క్రమంలో త్వరలోనే నీట్ పీజీ కౌన్సిలింగ్‌కు సంబంధించి ఆల్ ఇండియా కోటాలో 3 వ రౌండ్ కూడా డిసెంబరు 27న దేశవ్యాప్తంగా జరుగుతుందన్నారు. కాళోజీ వైద్య విశ్వవిద్యాలయం-రాష్ట్ర ప్రభుత్వం ఆల స్యానికి గల కారణాలను పునరాలోచించి వైద్య విద్యార్థులకు ఉపయోగపడేలా వెంటనే లోకల్ మెరిట్ లిస్ట్ ను విడుదల చేసి ఆదుకోవాలని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఇద్దరు యూట్యూబర్లను తక్షణమే అరెస్ట్ చేయాలి

- బీఆర్ఎస్వీ నాయకులు



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితపై యూట్యూబ్ ఛానల్ వైల్డ్ ఉల్ఫ్ డిజిటల్ మీడియా యాంకర్ సీఎస్ రావు, సుంకరి వెంకటేశ్వర్లు అనే వ్యక్తులు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, లండన్‌లో తెలంగాణలో వేలకోట్లు ఆస్తులు సంపాదించారని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, వారిద్దరిని తక్షణమే అరెస్ట్ చేయాలని కోరుతూ ఓయూ ఏసీపీ జగన్‌ను బీఆర్ఎస్వీ నాయకులు కలిశారు. పరువుకు నష్టం కలిగించటం మహిళా నేత అనే గౌరవం లేకుండా మాట్లాడటంతో క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రవికిరణ్, రంగా, పవన్ పాల్గొన్నారు.

ఆంధ్రా ఫిల్మ్ ఇండస్ట్రీ వైజాగ్ వెళ్లిపోవాలి



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ సినిమా ఇండస్ట్రీని 1956 నుంచి దోపిడీ చేసి లక్షల కోట్లు సంపాదించిన ఆంధ్రా ఫిల్మ్ ఇండస్ట్రీ తక్షణమే వైజాగ్‌కు తరలి పోవాలని దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, తెలుగు ఫిల్మ్ డైరెక్టర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ కస్తూరి శ్రీనివాస్, కెఎస్ రెడ్డి స్టూడియో అధినేత కె. శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. మంగళవారం తార్నాక లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడతూ.. తెలంగాణ వచ్చి 11 ఏండ్లు గడిచినా ఇక్కడే ఉన్నారని, తెలంగాణ కవులు, కళాకారులు, నిర్మాతలు, హీరో, హీరోయిన్లు, కార్మికులు, కర్షకుల అవకాశలను దోపిడీ చేసిన ఆంధ్రా సినిమా ఇండస్ట్రీ దొంగలు కామన్ కాపిటల్ పీరియడ్ అయిపోయినా ఏపీ డిప్యూటీ సీఎం రమ్మని పిలిచినా ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు.

వీఆర్ హాస్పిటల్ 8వ వార్షికోత్సవం



- హాజరైన ఎమ్మెల్యే గణేష్, షబ్బీర్ అలీ

నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయిన్పల్లి బాపూజీనగర్‌లో ఉన్న వీఆర్ హాస్పిటల్ వారు మంగళవారం ఘనంగా ఎనిమిదో వార్షికోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్, సలహాదారుడు షబీర్ అలీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ నందకిషోర్ అతిథిలను హాస్పిటల్ వైద్యులను సిబ్బందిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో మాజీ ఉపాధ్యక్షుడు పాల్గొని అతిథులకు స్వాగతం చెప్పారు. అంతకుముందు అతిథులు మాట్లాడుతూ.. లాభేక్ష లేకుండా పనిచేస్తే హాస్పిటల్ అనతి కాలంలోనే ప్రజా గుర్తింపు వస్తుందని చెప్పారు. హాస్పిటల్ నిర్వాకులు పేద ప్రజలను గుర్తించుకొని సేవలందించాలని సూచించారు. గత వీఆర్ హాస్పిటల్ ప్రజా సేవ చేస్తూ అనతి కాలంలోనే పేరొందిందని కార్యక్రమానికి వచ్చిన నాయకులు పేర్కొన్నారు.

జలమండలి భూమి కబ్జా కాలేదు!



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి భూమి కబ్జాకాలేదని ఎండీ అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్ గ్రామంలో జలమండలికి చెందిన భూమి కబ్జాకు గురవుతున్నాయని ఇటీవల పలు పత్రికలు, మాధ్యమాల్లో వార్తలు వచ్చాయి. గౌరవనీయులైన సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జలమండలి అధికారులు వెంటనే స్థానిక పోలీసులు, ఇతర అధికారులతో కలిసి వాటిని అడ్డుకునేందుకు తగిన చర్యలు తీసుకున్నారు. 2006లో సమయంలో అప్పటి ప్రభుత్వం మురుగునీటి శుద్ధి కేంద్రాల్ని నిర్మించడానికి వివిధ సర్వే నంబర్లలో 24,20 ఎకరాల భూమిని జలమండలికి కేటాయించింది. అత్తాపూర్ ప్రాంతంలోని భూమిలో జలమండలి 23, 51 ఎంఎల్డీల సామర్థ్యం కలిగిన రెండు ఎస్టీపీలను నిర్మించింది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చే మురుగు నీటిని అవి శుద్ధి చేస్తున్నాయి. అయితే.. పట్టణీకరణ వల్ల కాలనీల సంఖ్య పెరిగడంతో మురుగు ఉత్పత్తి సైతం అందుకు అనుగుణంగా పెరిగింది. దీంతో ఆ నీటిని సైతం శుద్ధి చేసేందుకు వీలుగా.. మరో 2 కొత్త ఎస్టీపీలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించి, జీఓ ఎంఎస్ నెం. 669, ఎంఏయూడీ డేటడ్ 22.09.2021 ద్వారా ఆదేశాలు జారీ చేసింది. అందులో భాగంగా 64, 40 ఎంఎల్డీల సామర్థ్యం కలిగిన మరో 2 కొత్త ఎస్టీపీలను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఇవి నిర్మాణ చివరి దశలో ఉన్నాయి. ఈ ఎస్టీపీల నిర్మాణ సమయంలో కొంత మంది స్థానికులు జలమంలి భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించారు. కానీ అధికారులు అప్రమత్తమై పోలీసులు, హైడ్రా, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి సర్వే నిర్వహించి సరిహద్దుల్ని ఏర్పాటు చేయించారు. ఈ భూమి మొత్తానికి కాంపౌండ్ వాల్ కూడా నిర్మించారు. కాబట్టి జలమండలికి సంబంధించిన భూమి కబ్జా కాలేదని అధికారులు స్పష్టం చేశారు.

'చదివింది పెద్ద చదువులు.. పనిచేసేది చిన్న వేతనాలకి..'



నవతెలంగాణఓయూ

తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొ. ఇటిక్యాల పురుషోత్తంకి పార్ట్ టైం టీచర్స్ కలిసి వారి సమస్యలను వివరించి వినతి పత్రం అందజేశారు. చదివింది పెద్ద చదువులు-పనిచేసేది చిన్న వేతనాలకని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సోమేశ్వర్ బోనకుర్తి, ఉపాధ్యక్షుడు డాక్టర్ రత్నం, డాక్టర్ మనోహర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ నాగేశ్వర్, కోశాధికారి డాక్టర్ విష్ణు భూపతి, డాక్టర్ కర్ణాకర్, డాక్టర్ జీవన్, డాక్టర్ అశోక్, డాక్టర్ ప్రభాకర్,డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ దీపిక, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వనిత, డాక్టర్ సృజన, డాక్టర్ రాచకొండ సునీల్, డాక్టర్ జైరా సిద్ధికి, డాక్టర్ దుబ్బ రంజిత్, డాక్టర్ యుగేందర్, డాక్టర్ ప్రకాష్, డాక్టర్ నాగభూషణ్ పాల్గొన్నారు.

ఉపాధి కల్పనకు పెద్దపీట



- ఓయూ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్

నవతెలంగాణ-ఓయూ



ఓయూ వీసీ నినాదాల స్ఫూర్తితో విద్యార్థులకు ఉపాధి, సౌకర్యాల కల్పనకై పెద్దపీట వేస్తామని ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్ అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం వీసీ ప్రొ.యం.కుమార్ స్ఫూర్తితో అకాడమీక్, రీసెర్చ్, ఇన్నోవేషన్, ఇన్‌స్ట్రేచర్ అనే అంశాలపై ముందుకు పోతూ.. అదే స్ఫూర్తితో ఉస్మానియా విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఉన్నతికి కృషి చేస్తామని ఇటీవల ప్రిన్సిపాల్‌గా, వైస్‌ప్రిన్సిపాల్ బాధ్యతలు చేపట్టిన ప్రొ.వి.రమేష్ కుమార్, ప్రొ.ఎస్. శ్రీను నాయక్ అన్నారు. నవతెలంగాణతో వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉపాధి కల్పన అవకాశాలు పెంపొందిస్తూ.. మెరుగైన సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తామన్నారు. అమ్మాయిలకు సెంటినరి వసతిగృహం సౌకర్యం కల్పించామని, ఓయూ సీబీపీలో వీరికి తాత్కాలికంగా మెస్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వారికి పూర్తిస్థాయిలో వసతిగృహం కోసం ప్రయత్నాలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఇక నాన్ టీచింగ్ ఉద్యోగుకు ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కళాశాలలో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక గతంలో కళాశాల గ్రంథాలయం సమయం 10:30కు ఉంటే దానికి 9:30కి మర్చినట్టు చెప్పారు. ఇది విద్యార్థులకు వెసులుబాటు కలుగుతుందన్నారు. ఇక మ్యాన్ వల్ పద్ధతి నుండి పరీక్షల విభాగాన్ని ఆటోమేటిషన్ చేసి ఇటీవల తుది ఫలితాలు విడుదల చేసినట్టు చెప్పారు. ఇక నుండి విద్యార్థులు కూడా హల్ టిక్కెట్స్ ఆన్లైన్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని వారు సూచించారు. ఫ్రోటో, యస్పెన్ ప్లస్ లాంటి సాఫ్ట్వేర్స్‌పై కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రతినెల రెండు వర్క్‌షాప్స్ నిర్వహించనున్నట్లు చెప్పారు. పరిశోధనపైనే దృష్టి సారించి ఆదిశగా విద్యార్థులను ప్రోత్సాహిస్తాం అన్నారు. కాంట్రాక్టు ప్రొపెసర్స్ ప్రత్యేకంగా రూమ్స్ ఇచ్చామని, కళాశాల పరిధిలోని నాలుగు వసతి గృహల్లో, మెస్‌ల్లో శుభ్రత కోసం కృషి చేసి, రుచి గల ఆహారం అందించేలా కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఓయూ వీసీ, కళాశాల ప్రొపెసర్స్, పదవీ విరమణ చేసిన ప్రొపెసర్స్, అలూమిని సహకారాన్ని, సూచనలు, సలహాలు తీసుకుని ముందుకు పోతామని చెప్పారు. అన్ని వసతిగృహాల్లో వాడుతూన్న గ్యాస్ సిలిండర్స్ మీటర్ రీడింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. కళాశాలలో గత కొన్ని ఏండ్లుగా నిరుపయోగంగా ఉన్న ప్రొఫెసర్స్ రూమ్స్ వినియోగం తీసుకువస్తున్నట్టు ఇదే కార్యక్రమంలో ఆడిషినల్ చీఫ్ వార్డెన్ అండ్ మౌలిక వసతులు కల్పన డైరెక్టర్ ప్రొ. రాజాం చెప్పారు. 2025 మార్చి 31 నాటికి పీహెచ్డీ విద్యార్థుల గడువు ముగుస్తున్న సందర్భంగా పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్స్ వారి వారి రూమ్స్‌ను ఖాళీ చేసి కాలేజ్‌కి అప్పగించాలని ప్రొ.రాజాం కోరారు.

వాజ్‌పేయీ శత జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్



నవతెలంగాణ-ఓయూ

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ శత జయంతి సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చ ఆకారం రమేష్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గంలోని చిలుకలగుడా గాంధీ విగ్రహ పరిసర ప్రాంతాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్యాంసుందర్ గౌడ్, మేకల సారంగపాణి, పెద్ది రవీందర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మచ్చలేని మహానాయకుడు, భారత రాజకీయ రంగంలో గొప్ప దేశభక్తి గల నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయీ అని వారు కొనియాడారు. భారతదేశాన్ని శరవేగంగా అభివృద్ధి పథంలో నడిపించిన మహా నాయకుడని దేశం కోసం ధర్మం కోసం సిద్ధాంతాలకు కట్టుబడిన వ్యక్తి వాజ్‌పేయీ. ఆయన ఆశయాలను అందరం ముందుకు తీసుకుపోవాలని వారు తెలిపారు. భావితరాలకు వాజ్‌పేయీ ఒక దిక్సూచి అని ఆయన సిద్ధాంతాలు మార్గదర్శకమని అందరు ఆయన బాటలో నడవాలని మేకల సారంగపాణి అన్నారు. ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో రోడ్లను ఉడ్చి, చెత్తను తీసివేయడం జరిగిందని మన పరిసర ప్రాంతాలను మనమే శుభ్రం చేసుకొని అందరికీ ఆదర్శంగా నిలవాలని మేకల సారంగపాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కందటి నాగేశ్వర్ రెడ్డి, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, రవి ప్రసాద్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీశైలం గౌడ్, పోచయ్య యాదవ్, డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వరరావు, శ్రీధర్‌రావు, హనుమంతు ముదిరాజ్, రాము వర్మ అనిత, ప్రభు గుప్తా, ప్రకాష్‌గౌడ్, శారద మల్లేష్, అనూష, మంజుల, రాజేష్ నాయర్, రాజేష్ ముదిరాజ్, రాజేష్ నాయుడు, ఆకుల సంపత్, సతీష్ ముదిరాజ్, ఈ ల్ ప్రతాప్ కుమార్, చోటా ప్రభు, సెతి తి మహేష్, నీలం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో ఉన్న చర్చిల్లో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలకు స్థానిక కార్పొరేటర్ మనీ కవిత రెడ్డి హాజరైయ్యారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. శాంతి సందేశాన్ని మనందరికీ అందజేసి, శాంతితో ఎంత ప్రశాంతంగా జీవిస్తారో తెలియజేసిన ఏసుక్రీస్తు గొప్ప వ్యక్తిత్వం ఉన్న వారిని అన్నారు. అంతకుముందు నిమ్స్ ఆస్పత్రిలో సైతం ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని డైరెక్టర్ డాక్టర్ బీరప్ప సూపర్డెంట్ సత్యనారాయణతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమంలో భాగస్వాములై అందరికీ క్రిస్మస్ వేడుక శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్‌టీఆర్ భవన్‌లో సెమీక్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

మంగళవారం ఎన్‌టీఆర్ భవన్‌లో సెమీక్రిస్మస్ వేడుకలను తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఘనంగా నిర్వహించింది. ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు పోలం పల్లి అశోక్ అధ్యక్షతన బిషప్‌లు, పాస్టర్లు బైబిల్‌లోని వాఖ్యాలను చదివి, వినిపించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అలాగే రెండు తెలుగు రాష్ట్రాలలోని నాయకులకు, కార్యకర్తలకు బాగుండాలని పార్థిస్తూ కేక్‌ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు. బిషప్‌లు ఎం. శామ్యూల్, వీరాజి పి. ఇజ్రాయల్, డి. సురేష్‌బాబు, రెవరెండ్ పి. మోసెస్, రాయల్ ప్రభాకర్, వినోద్ కుమార్ కొప్పరపు, పాస్టర్లు కె. క్రిస్టోఫర్, కరుణాకర్, సిస్టర్ సరోజ తదితరులు పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు పాల్గొని మాట్లాడారు. ఇవి పవిత్రమైె రోజులు అని, మనుషులలో పాప భీతి రావాలని, అది రావాలంటే ఏసుక్రీస్తును స్మరించుకోవాలని అన్నారు. అందుకే ఆయనకు జనకుడు అని పేరు వచ్చిందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు అంటరానితనం నిర్మూలన కార్యక్రమాన్ని మొట్టమొదటిసారిగా అమలు చేశారని అన్నారు. భూమి మీద ఉండే సకల జీవులకు సమాన హక్కులు ఉంటాయని అన్నారు. ఎన్‌టీఆర్ ఆశయాలను చంద్రబాబు నాయకత్వంలో ఇక్కడ ముందుకు తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేసుకుందామని తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలను తెలిపారు. ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు, పోలంపల్లి అశోక్ మాట్లాడుతూ.. క్రిస్మస్ వేడుకలను ఆనవాయితీగా ఎన్‌టీఆర్ ట్రస్ట్ భవన్‌లో నిర్వహించుకుంటూ వస్తున్నామని, ఏసుక్రీస్తు చూపిన శాంతియుత, సమైక్య జీవన బాటలో అందరూ నడవాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నాయకులు అజ్మీరా రాజునాయక్, గడ్డి పద్మావతి, షేక్ ఆరిఫ్, సూర్యదేవర లత, వేజెండ్ల కిశోర్‌బాబు, కొసిరెడ్డి శేఖర్ రెడ్డి, గూడెపు రాఘవులు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మోండా మార్కెట్ సవాళ్లను ఎదుర్కొంటోంది



- కాంగ్రెస్ సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా.కోటా నీలిమ

నవతెలంగాణ-బేగంపేట్

హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మకమైన మోండా మార్కెట్ వివిధ సమస్యలతో అల్లాడిపోతుందని సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోట నీలమ అన్నారు. మంగళవారం మొండ మార్కెట్‌లో పర్యాటించి అక్కడున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అమె మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన అగ్నిప్రమాదం స్థానిక వ్యాపారాలకు తీవ్రమైన దుష్ప్రభావం చూపించగా, దీనికి తోడు అండర్ గ్రౌండ్ డ్రయినేజీ వ్యవస్త ఉన్నాకూడా, పాతది కావడం మూలాన మురుగునీరు పరిసరాలోనే పొంగిప్రవహిస్తూ అక్కడి వ్యాపారులకూ, నిర్వాసితులకూ అనారోగ్యానికి గురిచేస్తున్నాయన్నారు. కొత్త పైపులైన్ నిర్మించి డ్రయినేజీ వ్యవస్తను సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మోండా మార్కెట్ చుట్టూ ఉన్న రోడ్లు అధ్వాన్నస్థితిలో ఉన్నందు వలన ట్రాఫిక్ విఘాతాలే కాకుండా పాదచారులకూ, వాహనచోదకులకూ ఇబ్బందిగా మారింది. మోండా మార్కెట్‌లో వీధిదీపాలు కొన్నిచోట్ల వెలగక, మరికొన్నిచోట్ల లేకపోవడం వలన భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఒకప్పటి పేరుగాంచిన మోండా మార్కెట్ బోయినపల్లికి తరలివెళ్ళిన తర్వాత, మోండా మార్కెట్‌లో వ్యాపారం గణనీయంగా తగ్గింది, హోల్‌సేల్‌లో అమ్మవలసిన కూరగాయలూ, సరుకులూ బోయినపల్లి మార్కెట్ వ్యాపారస్తులు రిటైల్లోనూ అమ్మకాలు సాగిస్తూన్నదున మోండా మార్కెట్లోని చిరువ్యాపారస్తుల వ్యాపారం రోజురోజుకూ గణనీయంగా తగ్గిపోతోందని వాపోయారు. అందరి సమస్యలనూ సావధానంగా విని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికే కృషిచేస్తామని అమె చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటోలను దొంగలిస్తున్న ముఠా అరెస్ట్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



ముగ్గురు ఆటో డ్రైవర్లు గ్రూపుగా ఏర్పడి ఇండ్ల ముందు పార్కు చేసి ఉన్న ఆటోలను, రాత్రిపూట గమనించి దొంగతనం చేస్తున్న నలుగురు దొంగలను మధురనగర్ పోలీసులు మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా మధురనగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పంజాగుట్ట డివిజన్ ఏసీపీ మోహన్ కుమార్, మధురనగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌తో కలిసి తెలిపిన వివరాల ప్రకారం, జూన్ 24న వెంగళరావునగర్ డివిజన్ యాదగిరినగర్‌లో ఇంటి ముందు ఉన్న ఆటో దొంగతనం చేశారని మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. ఫిర్యాదు స్వీకరించిన మధురానగర్ పోలీసులు అప్పటినుండి వెహికల్ చెకింగ్‌లో ఆటోలను పరిశీలిస్తూ ఉన్నారు. అయితే డిసెంబర్ 24 రాత్రి సమయంలో యూసుఫ్‌గూడా చెక్‌పోస్ట్ వద్ద ఆటోలు తనిఖీ చేస్తుండగా నిందితులైన ముగ్గురు ఒకే ఆటోలో వెళ్తుండగా ఆపి పేపర్లు చూపించాలని కోరారు. భయపడిన నిందితులు ఎలాంటి పేపర్లు చూయించలేదు. వారిని స్టేషన్‌కు తరలించి విచారించగా, వారు ఉన్న ఆటో దొంగిలించిన ఆటో అని, ఇంకా ఐదు ఆటోలు కూడా దొంగిలించామని నేరం ఒప్పుకున్నారు. శంషాబాద్‌లో ఉంటున్న ముగ్గురు ఆటో డ్రైవర్లు ఎ1 వెంకటేష్ ఆటో డ్రైవర్, ఎ2 పి.రాజు ఆటో డ్రైవర్, ఎ3. టి.శ్రీశైలం కొబ్బరి బొండాల వ్యాపారి ముగ్గురు కలిసి రాత్రిపూట పార్కు చేసిన ఆటోలను గమనించి హ్యాండిల్ లాక్ పగలగొట్టి ఏడాది నుంచి ఆరు ఆటోలను దొంగిలించి తక్కువ రేటుకు విక్రయిస్తున్నారు. పంజాగుట్ట, జద్చర్ల, శంషాబాద్, రాజేంద్రనగర్, బంజారాహిల్స్, పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగిలించినట్లు నేరం ఒప్పుకున్నారు. ఆటోలు విక్రయించే సమయంలో మా స్నేహితుల ఆటోలని, మాకు బాకీ ఉండి ఆటో ఇచ్చారని పేపర్స్ లేవని చెప్పి అమ్మివేసినట్టు పోలీసుల విచారణలో తెలిపారు. నిందితులు నలుగురిని రిమాండ్‌కు తరలించారు. ఐదవ నిందితుడు జవహర్ సింగరేణి కాలనీ సైదాబాద్ నివాసి పరారీల ఉన్నాడు. అతనిని కూడా త్వరలో పట్టుకుంటామని మధురనగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు.

చరిత్రలో ఎవరూ యాదవులను మరువలేదు



- యాదవ హక్కుల పోరాట సమితి

నవతెలంగాణ-బంజారాహిల్స్

చరిత్రలో ఏ ప్రభుత్వం యాదవులను మరువలేదని యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన యాదవులకు మాత్రం సముచిత స్థానం కల్పించడం లేదని ఆయన ఆరోపించారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో, ప్రత్యేక రాష్ట్రంలో అన్ని ప్రభుత్వాలు యాదవులకు ప్రాధాన్యనిచ్చిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక మంత్రి పదవి, ఐదు కార్పొరేషన్ల చైర్మెన్, మూడు ఎమ్మెల్సీ స్థానాలు, రాజ్యసభ, ఉస్మానియా యూనివర్సిటీ వీసితో పాటు ఇంకా అనేక పదవులు ఇచ్చారన్నారు. ఎన్నికల ముందు సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చిన ప్రభుత్వం తమను విస్మరించిందని, రాష్ట్రంలో 15 శాతం ఉన్న తమను విస్మరించిన ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామన్నారు. ఈ నెల 28న ఇందిరాపార్కు వద్ద ధర్నా, నిరాహారదీక్షలు చేపడుతామని, అయినా ప్రభుత్వం స్పందించకుంటే లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని, రాబోవు స్థానిక సంస్థలు, కార్పొరేషన్ ఎన్నికల్లో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి గుడెగె శ్రీనివాస్ యాదవ్, జీహెచ్ఎంసీ అధ్యక్షులు జి.రవియాదవ్, శ్రీశైలం యాదవ్, కేశబోయిన వీరేందర్ యాదవ్, రాచంద్రం యాదవ్, శివ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కార్తీక్ యాదవ్ పాల్గొన్నారు.

నిరసన ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు..


ర్యాలీలో అదం సంతోష్ కుమార్


శ్రీరామ్ శివకుమార్


నవీన్ యాదవ్


సీఎన్ రెడ్డి


ర్యాలీలో విద్యార్థులు

నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ట్యాంక్ బాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్‌షాకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో సికింద్రాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అదం సంతోష్ కుమార్, కాంగ్రెస్ నేతలు ర్యాలీగా వెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా క్షమాపణ చెప్పాలని చేస్తున్న నిరసనలో కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ పాల్గొన్నారు.

హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో మంగళవారం బీఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ విద్యార్థులు నిర్వహించారు. ఎన్‌సీసీ గేట్ నుంచి ఆర్ట్స్ కాలేజ్ వరకు విద్యార్థులు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. అమిత్‌షాకు వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ ర్యాలీ సాగింది. బీఎస్ఎఫ్ఐ నేషనల్ కోఆర్డినేటర్ కరుణాకర్ బహుజన్ మాట్లాడుతూ.. అమిత్‌షా చేసిన వ్యాఖ్యలని వెంటనే వెనక్కి తీసుకోవాలి ఏ పార్లమెంట్‌లో అయితే అంబేద్కర్‌ని అవమానించినట్టుగా మాట్లాడారో.. అదే నిండు సభలో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

ఆయనకు అంబేద్కర్ అంటే భయమా.. లేదా అక్కసా అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్టేట్ కార్యదర్శి రాము, గ్రేటర్ హైదరాబాద్ ఇన్‌చార్జ్ శాప కుమార్, జయచంద్ర, ఉదయ్, వర్ధన్, విద్యార్థి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్: జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ నాయకులు యూసుఫ్‌గూడా నుంచి భారీ ర్యాలీగా ట్యాంక్ బండ్ వద్దు ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గరకు చేరుకున్నారు. అనంతరం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ ప్రెసిడెంట్ రోహిన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు హనుమంతరావు, కార్పొరేషన్ చైర్మెన్‌లతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం భారీ ర్యాలీగా లక్డీకపూల్ వద్ద గల హైదరాబాద్ కలెక్టర్ ఆఫీస్‌కు వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

రహమత్ నగర్ కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి యువకులతో కలిసి భారీ ర్యాలీగా ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్లారు. అనంతరం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ ప్రెసిడెంట్ రోహిన్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హనుమంతరావు, కార్పొరేషన్ చైర్మెన్‌లతో కలిసి ధర్నాలో భాగమయ్యారు.


ర్యాలీలో కార్పొరేటర్ బాబా పసివుద్దీన్

అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ హైదరాబాద్ లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరు కార్యలయం వరకు కాంగ్రెస్ నాయకులు పాదయాత్రలో నిరసన చేశారు. నిరసనలో బోరబండ కార్పొరేటర్ డిప్యూటీ మేయర్ బాబా పసివుద్దీన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

3

మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్

బుధవారం | డిసెంబర్ 25, 2024 | www.navatelangana.com

నారపల్లిలో వైకుంఠధామం పరిశీలన

- మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లిలో రూ.45 లక్షలతో నిర్మిస్తున్న వైకుంఠధామాన్ని మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుర్వి రవీందర్ గౌడ్, నాయకులు అబ్బవాని నర్సింహ, అకిటి బాల్‌రెడ్డి, మున్సిపల్ వర్క్ ఇన్‌స్పెక్టర్ చైతన్య, గుత్తేదారు రంజిత్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గౌతమ్ నగర్ డివిజన్‌ను చెందిన వసుంధర, బాల నరసింహులు సీఎం సహాయనిధికి వైద్య చికిత్స నిమిత్తం దరఖాస్తు చేసుకోగా వసుంధరకు మంజూరైన రూ.21,500, బాల నర్సింహులుకు మంజూరైన రూ.38 వేల ఎల్‌ఓసి పత్రాన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి బోయిన్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్దిదారులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షాను బర్తరఫ్ చేయాల్సిందే..



సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీఎస్. బోస్

నవతెలంగాణ-కాప్రా

రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను అవమానపర్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీఎస్. బోస్ అన్నారు. మంగళవారం సీపీఐ కాప్రా సమితి అధ్వర్యంలో ఈసీఐఎల్‌లోని అంబేద్కర్ కూడలి వద్ద ప్లకార్డులు చేతబూని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ.. అంబేద్కర్‌ను కించపరిచేలా అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ప్రధాని మోడీ సమర్థించడం సిగ్గు చేటన్నారు. భారత జాతికి మోడీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకుల భావజాలాన్ని అమిత్‌షా బయట పెట్టారని తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవించటం కాషాయవాదులకు ముమ్మాటికీ ఇష్టంలేదని, మనుస్మృతి ఆధారంగా రాజ్యాంగం ఉండాలని ఆకాంక్షిస్తున్నారని ఆరోపించారు. కమలనాథులు అధికారంలోకి రావటంతో సాక్షాత్తు పార్లమెంటులో అంబేద్కర్‌ను కించపరుస్తూ వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. దీనిపై లౌకిక వాదులు స్పందించాలని కోరారు. బడుగు బలహీనవర్గాలు, మైనార్టీల సంక్షేమం, అభివృద్ధిని కాంక్షించిన రాజ్యాంగం ముసాయిదా కమిటీ చైర్మెన్‌గా అంబేద్కర్‌ను నియమించారని గురు చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ అంబేద్కర్‌ను న్యాయశాఖ మంత్రిగా నియమించుకుని పరిపాలన చేశారన్నారు. ప్రజల హృదయాల్లో అంబేద్కర్ సజీవంగా ఉండటాన్ని సహించలేని ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ ఆలోచనలతో పనిచేస్తున్న బీజేపీ అంబేద్కర్‌ను అవమానించిందన్నారు. రాజ్యాంగాన్ని మతానికి, దేవుళ్లకు ముడి పెట్టడం సరికాదన్నారు. లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర,ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్,సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు నారా నర్సింహా,శ్రీనివాస్, ఏఐటీయూసీ నేత జయచంద్ర పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారులతో సౌమ్యంగా మాట్లాడి సమగ్ర వివరాలు సేకరించండి

- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్
- ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన



నవతెలంగాణ-శామీర్‌పేట

ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారితో సౌమ్యంగా ప్రశాంతంగా మాట్లాడుతూ సంబంధిత డాక్యుమెంట్ల వివరాలను సమగ్రంగా సేకరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం సర్వే అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల వివరాల సేకరణలో భాగంగా మంగళవారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్, లింగాపూర్ తండాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా నమోదు ప్రక్రియను కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సర్వేలో ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు పూర్తయ్యాయని, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని సర్వే అధికారులను అడిగి తెలుసుకొని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సర్వేను మొబైల్ యాప్ ద్వారా ఏ విధంగా వివరాలు నమోదు చేస్తున్నారని ఎంపీడీవోను అడిగి తెలుసుకున్నారు. తొందరపాటుగా కాకుండా జాగ్రత్తగా తప్పులు జరుగకుండా మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని కలెక్టరు అన్నారు. మొబైల్ యాప్‌లో నమోదు తీరును ప్రత్యక్షంగా పరిశీలించి రోజుకు ఎన్ని దరఖాస్తు వివరాలు నమోదు చేస్తున్నారని కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలున్నాయా అని కలెక్టరు అడుగగా, యాప్ చాలా స్లోగా ఉందని, ఫోటోలు సేవ్ అవ్వడానికి చాలా సమయం పడుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. యాప్‌లో సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీఈఈ శ్రీనివాస మూర్తి, తహసీల్దారు వెంకట నర్సింహారెడ్డి , ఎంపీడీవో వత్సలా దేవి, సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శి శోభారాణి, నాయకులు బండి జగన్నాథం, గోపి తదితరులు పాల్గొన్నారు.

'స్ఫూర్తి గ్రూప్'లో పెరియార్ రామస్వామి వర్థంతి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ సామాజిక ఉద్యమ నేత పెరియార్ రామస్వామి 51వ వర్ధంతి సభను నిర్వహించారు. మంగళవారం కమలానగర్ సీఐటీయూ ఆఫీస్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ప్రారంభ సూచికగా సీనియర్ నాయకులు వెంకటాద్రి పెరియార్ రామస్వామి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతి సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. పెరియార్ రామస్వామి సకల వివక్షలకు వ్యతిరేకంగా జీవితకాలం పోరాడారని చెప్పారు. వైకోం సత్యాగ్రహ ఉద్యమానికి పెరియార్ క్రియాశీలకంగా పనిచేశారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో మహాత్మా గాంధీని నిలదీసి కుల వివక్షను వ్యతిరేకంగా తీర్మానాలు చేయించిన ఘనత పెరియార్ రామస్వామికి దక్కుతుందన్నారు. ఆ తీర్మానాలను అమలు చేయని కారణంగా కాంగ్రెస్ నుండి బయటపడ్డారని, ఆయన మేయర్‌గా ఉన్న ప్రాంతంలో కులాలకు అతీతంగా అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చెప్పారు. అంతకుముందు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ.. పెరియార్ రామస్వామి స్వాతంత్రోద్యమ కాలం నుండి మనువాద సంస్కృతికి వ్యతిరేకంగా, దళితులు, బడుగుల జీవితాలు మెరుగుకు గొప్ప పోరాటాలు చేశారని తెలిపారు. అనంతరం సామాజిక ఉద్యమ నాయకులు కోమటి రవి తదితరులు ప్రసంగించారు. అనంతరం సభికులందరూ పెరియార్ రామస్వామి చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటాద్రి, శివన్నారాయణ, శ్రీమన్నారాయణ, శారద, వెంకటేశ్వరరావు, ఎన్ శ్రీనివాస్,జి శ్రీనివాసులు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు మేలు : వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-శామీర్‌పేట

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మంగళవారం మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన సింగం అనసూయకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యులు ముజీబ్, ఎంసీపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం , గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు కటికల గోపి , సీనియర్ నాయకులు సింగం కృష్ణ, పాండు తదితరులు పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

- రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గోపి, లక్ష్మణ్
- మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా చాగంటి వెంకటేష్, కాప్రా మండల అధ్యక్షుడిగా పొలాస సాయి నియామకం



నవ తెలంగాణ - జవహర్ నగర్

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని తెలంగాణ రజక సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్ అన్నారు. మంగళవారం జవహర్ నగర్ అంబేద్కర్ నగర్‌లో జరిగిన సమావేశంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా చాగంటి వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా కొత్తపేట క్రాంతి కుమార్, కాప్రా మండల అధ్యక్షులుగా పొలాస సాయి కుమార్, మండల ఉపాధ్యక్షులుగా సిహెచ్ యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శిగా సాంబరాజ్ బాల్ రాజ్‌లను నియమించి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను నేరవేరుస్తామని, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఓరుగంటి రాజ్ కుమార్, అలుగునూరు సుభాష్, సత్తయ్య, సిద్దయ్య, సిహెచ్ కృష్ణ, కొన్నే స్వామి, రుద్రాక్ష సత్యనారాయణ, రాజు, కనకమ్మ, బుచ్చమ్మ, కనక లక్ష్మి, కవిత, లక్ష్మి, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

కాలనీల సమస్యలపై జోనల్ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ డివిజన్‌లోని మచ్చబొల్లారం సాయి సూర్య కాలనీ, లక్ష్మీనగర్ 2వ ఫేజ్‌లో కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్పొరేటర్ రాజ్ జితేందర్‌నాథ్ కుకట్‌పల్లి జోన్ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ఐఏఎస్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. నివాస ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి అనుమతులు, పార్కులు, ట్రాన్స్‌ఫార్మర్ స్టేషన్‌ల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఇందుకుగాను జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి, వ్యక్తిగతంగా సందర్శించి అవసరమైన చోటలన్నింటికీ అనుమతులు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తెలిపారు. ఈ సందర్భంగా సీఈ చిన్నారెడ్డి ఇంజనీరింగ్ విభాగాన్ని కలిసి సమస్యలను తెలియజేసినట్లు వెల్లడించారు.

కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్‌లో 37 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం పేదింటి ఆడపడుచుల పెండ్లీలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చెక్కుల పంపిణీ పారదర్శకంగా జరగాలని, సీఎం రేవంత్ రెడ్డి లక్ష నూట పదహారు రూపాయలతో తులం బంగారం ఇవ్వాలని అన్నారు. కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ.. తమ డివిజన్‌లోని 10 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్వో వాణీ రెడ్డి, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, శాంతి సాయిజెన్ శేఖర్, రజితారెడ్డి, లబ్దిదారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ - చర్లపల్లి

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం, కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు నమ్మకం ఉందనటానికి బీఆర్ఎస్, ఆటో యూనియన్ నాయకుల చేరికలే నిదర్శమని కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాచారంలో బీఆర్ఎస్ అనుబంధ ఆటో యూనియన్ సభ్యులు నాచారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో చేరికలు గొప్ప శుభపరిణామం అన్నారు. నాచారం డివిజన్ అధ్యక్షులు బండారం శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.. ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లోకి చేరడంతో స్థానిక నాయకత్వం ఎంతో బలపడిందన్నారు. ఈ చేరికలు కార్యకర్తలకు ప్రేరణను అందించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి



- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- అమ్మవారి విగ్రహానికి 63 తులాల వెండి కిరీటం అందజేత
- కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

నవతెలంగాణ - చర్లపల్లి

అమ్మవారి అనుగ్రహం అందరి పై ఉండాలని ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. నాచారం లోని పోలేరమ్మ దేవాలయంలో నూతనంగా ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహానికి సుమారు 63 తులాల వెండి కిరీటాన్ని(బంగారు పూత) నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ దంపతులు చేయించి, మంగళవారం ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతులమీదుగా శ్రీమహంకాళి సహిత మహకాళేశ్వర స్వామి దేవాలయ ప్రధాన పూజారి వేదాంతం నరసింహ మూర్తి, పోలేరమ్మ దేవాలయము పంతులు పవన్ కుమార్ శర్మ వేదమంత్రాలతో కిరీటాన్ని అమ్మ వారికి అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు అందరిపైనా ఉండాలని కోరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఠల్ యాదవ్, భూపాల్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, దాసరి కర్ణ, గద్ద యుగంధర్, యాదగిరి, సువర్ణ, సుగుణాకర్ రావ్, లడ్డు, శివ, నరసింహ, గణేష్, ఈశ్వర్, కెప్టెన్ అనిల్, నర్సింగ్ రావు, ఆలయ చైర్మన్ ప్రసాద్, నువ్వుల శివరాంప్రసాద్, అధ్యక్షులు గౌడెల్లి సావిత్రి, ఈశ్వర్, నిర్మలారెడ్డి, శ్రీనివాస్ ఆలయ ఇంచార్జ్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఏసు క్రీస్తు సందేశం లోకానికి మార్గదర్శకం



- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- పాస్టర్లకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-కాప్రా

యేసుక్రీస్తు సందేశం లోకానికి మార్గదర్శకం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం డాక్టర్ ఏఎస్‌రావు నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రతి మానవుడిలో ప్రేమ, క్షమాగుణం పెంపొందాలనే క్రీస్తు ఆలోచన విధానం నిత్యం ఆచరణీయం అని చెప్పారు. ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. విశ్వ మానవాళికి తన ప్రేమతత్వంతో వెలుగులు నింపిన కరుణామయుడని అన్నారు. శాంతియుత సమాజ స్థాపనకు తన రక్తం చిందించిన ధీశాలి యేసుక్రీస్తు ప్రభువు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు అందజేత



నవతెలంగాణ - చర్లపల్లి

కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లబ్దిదారులకు అందజేశారు. మంగళవారం ఉప్పల్ నియోజకవర్గం జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ మల్లాపూర్ డివిజన్‌కు 26 మంది లబ్దిదారులకు రూ.100116 చొప్పున చెక్కులను కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మండల తహసీల్దార్ వాణిరెడ్డి, కార్పొరేటర్లు, అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాగారం సెరినిటీలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-కీసర

తమ తప్పులను గ్రహించిన వారిని దేవుడు ఎల్లప్పుడూ క్షమిస్తాడని ఏసుక్రీస్తు తన బోధనల ద్వారా సకల మానవాళికి తెలియజేశాడని నాగారం సెరినిటి ఉన్నత పాఠశాల ప్రధాన కార్యదర్శి నోముల వసంత పేర్కొన్నారు. మంగళవారం నాగారం సెరినిటి ఉన్నత పాఠశాలలో క్రిస్మస్ , స్వయం పాలనా దినోత్సవం నిర్వహించారు. చిన్నారులు శాంతాక్లాజ్, దేవకన్య ల వేషధారణలో అలరించారు. ఏసుక్రీస్తు గురించి వివరించారు. స్వయం పాలనాదినోత్సవంలో ఉత్సాహం విద్యార్థులు పాల్గొన్నారు. రెడ్ డే వేడుకలు కూడా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సుదీక్ష ప్లే స్కూల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తమ తప్పులను గ్రహించిన వారిని దేవుడు ఎల్లప్పుడూ క్షమిస్తాడని ఏసుక్రీస్తు తన బోధనల ద్వారా సకల మానవాళికి తెలియజేశాడని సుదీక్ష ప్లే స్కూల్ ప్రిన్సిపల్ మంజుల అన్నారు. నేరేడ్‌మెట్ ఓల్డ్ సఫిల్ గూడ వెస్ట్ దీందయాల్ రోడ్డు నెంబర్ 4 లోని సుదీక్ష ప్లే స్కూల్‌లో మంగళవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిల్లలు శాంతాక్లేస్ జీసస్ క్రైస్ట్ గురించి పిల్లలకు వివరించారు. చిన్నారులు శాంతాక్లాస్, దేవకన్య ల వేషధారణలో అలరించారు. అనంతరం పిల్లలతో కేక్ కటింగ్ చేసి, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండంట్ చంద్రశేఖర్, స్కూల్ టీచర్ సుజన్, సిబ్బంది, పిల్లలు, పాల్గొన్నారు.



నాగారం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు రూ.2 కోట్ల 30 లక్షలతో తీర్మానాలు



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు రూ.2 కోట్ల 30 లక్షలతో తీర్మానాలు చేసినట్టు నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో చైర్మెన్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 20 వార్డులలో రూ. 2 కోట్ల 30 లక్షలతో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రయినేజీ ఇతర అభివృద్ధి పనులు చేసేందుకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. గత ఐదేండ్లుగా నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించిన కౌన్సిలర్ల అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ మేనేజర్ కే. చంద్రశేఖర్, పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో క్రిస్మస్ జరుపుకోవాలి



నవ తెలంగాణ - జవహర్ నగర్

క్రిస్మస్‌ను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం డిప్యూటీ మేయర్ నివాసంలో 8వ డివిజన్ మహిళా నాయకురాలు భారతి అధ్వర్యంలో మహిళలకు క్రిస్మస్ కానుకలు అందజేసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా కోట్లాదిమంది క్రైస్తవులు క్రిస్మస్‌ను జరుపుకుంటారన్నారు. కార్యక్రమంలో వసంత, వనిత, సవిత గౌడ్, మౌనిక, హారిక, రజిత, పద్మ, రాణి, తదితరులు పాల్గొన్నారు.

విలీన గ్రామ పంచాయతీల సమస్యలు పరిష్కరించాలి



- మున్సిపల్ కమిషనర్‌కు సీపీఐ(ఎం) వినతి

నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపాలిటీల్లో వీలినమైన అవుషాపూర్, మాధారం, అంకుషాపూర్, ఎదులాబాదు, మరిపెల్లిగూడ, ఘనపూర్‌ల్లోని సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) నాయకులు చింతల యాదయ్య, మండల కార్యదర్శి ఎన్.సబిత, మండల కమిటీ సభ్యులు కె.చంద్ర మోహన్‌ల బృందం మున్సిపల్ కమిషనర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామాలు మున్సిపాలిటీలో కలిస్తే అభివృద్ధి అవుతాయకుంటే వెనక పడుతున్నాయన్నారు. సమస్యలను పరిష్కరించాలని ఎవరిని అడగాలో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. వీధి దీపాలు, రోడ్డు అస్తవ్యస్తంగా మారుతున్నాయని చెప్పారు. బుక్కొని గూడ నుండి ఘనపూర్‌కు పోయే సీసీరోడ్డు వెంబడి వీధి దీపాలు లేవన్నారు. ఘనపూర్ వెంచర్‌లో సీసీరోడ్డు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు మున్సిపల్‌లో ఇచ్చే వేతనాలు ఇవ్వాలన్నారు. బట్టలు, చెప్పులు, సబ్బులు అందజేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి ఇవ్వాలన్నారు.

'క్రిస్మస్'ను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

యేసుక్రీస్తు జన్మదినోత్సవమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆకాంక్షించారు. బుధవారం క్రిస్మస్ పండుగను పురస్కరిం చుకుని క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జీసస్ జన్మదినాన్ని క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్ పండుగను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ఎంతో పవిత్రంగా భావిస్తారని తెలిపారు. జీసస్ అందరి ఆరాధనలు అందుకుంటున్నారని తెలిపారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమా గుణం కలిగి ఉండటమే యేసుక్రీస్తు అందరికీ ప్రబోధించారనీ, దీన్ని అనుసరించాలని ఆకాంక్షించారు.

బాలానగర్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ డివిజన్ పరిధిలోని ఆర్‌ఏ పాల్ ఆధ్వర్యంలో సెమీ-క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల నేపథ్యంలో కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం క్రీస్తు తన జీవితాన్ని త్యాగం చేశారని, ప్రతి ఒక్కరూ యేసుక్రీస్తు చెప్పిన ప్రేమ, కరుణ సామరస్య విలువలను కలిగి ఉండాలని కోరారు. అనంతరం రెవ ఆర్.ఏ.పాల్ యేసుక్రీస్తు జీవిత చరిత్ర గురించి వివరిస్తూ యేసుక్రీస్తును జననం గూర్చి ఆరాధిస్తూ ప్రార్థనలు, గీతాలాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తాం



- పీఏసీ చైర్మెన్ అరెకెపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ అరెకెపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1, ఆల్విన్ కాలనీ ఫేస్ 2లలో రూ. 42 లక్షల నిధులు అంచనా వ్యయంతో, నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాలనీల అభివృద్ధే ధ్యేయంగా రూ.42 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని అన్నారు. అదేవిధంగా ఆల్విన్ కాలనీ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరం అన్నారు. సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదన్నారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కోసం శాయశక్తులా కషి చేస్తానని,అన్ని రంగాలలో అభివద్ది చేస్తానని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసు కురావాలని అధికారులను ఆదేశించారు. నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ ఆఫీసర్లకు ఓరియంటేషన్





నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని వివిధ బస్తీ దవాఖానాల్లో కొత్తగా నియామకమైన మెడికల్ ఆఫీసర్ల కోసం మంగళవారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి మాట్లాడుతూ ఈ కార్యక్రమం మెడికల్ ఆఫీసర్లను బస్తీ దవాఖానాల కార్యాచరణ రూపం, అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాచరణపై సమగ్ర అవగాహనను అందించారు. బస్తీ దవాఖానాల పనితీరు, అందించే విస్తత సేవల గురించి వివరించారు. గర్భిణుల ఆరోగ్యం, శ్రేయస్సును నిర్ధారించేందుకు పర్యవేక్షణ ఏఎన్సీ (అంతెనాటల్ కేర్) సేవలు, వైద్య పరిస్థితులను సమయానికి గుర్తించి చికిత్స అందించేందుకు నిర్ధారణ సేవలను అందించడం, (తెలంగాణ డయగ్నొస్టిక్స్ శాంపిల్ కలెక్షన్స్) ఓపీ సేవలు, తక్షణ వైద్య అవసరాలను తీర్చడంలో సాధారణ ఆరోగ్య సేవలను, నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ చికిత్స అందించడం, నిర్దేశించిన పనివేళల్ని పాటించడం, సేవల దృష్టి కలిగి ఉండటం పట్ల ప్రాధాన్యతను వివరించారు. రోగుల సంరక్షణ, సమాజ ఆరోగ్య అభివద్ధిని ప్రాధాన్యతగా తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్లను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకాల అధికారి డాక్టర్ సరస్వతి, జిల్లా ప్రోగ్రాం అధికారి (ఎన్‌హెచ్‌ఎం) మంజులా రాజేశర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఎంతో మేలు



- మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ-కుత్బులాపూర్

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని,అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ తెలిపారు. ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆస్పత్రిలో చికిత్స పొందిన మనిశేకర్ గౌడ్‌కు రూ.26,000, విజయగీతంజలికి రూ. 60,000 , బి. పద్మాకు రూ. 60,000 సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం ఆయన అందజేశారు. మాజీ కౌన్సిలర్ బొబ్బరంగారావు, సీహెచ్ బుచ్చిరెడ్డి, కూన రాఘవేందర్ గౌడ్, మల్లేష్ యాదవ్, అరుణ్ కుమార్, కె శంకర్, ప్రభాకర్ రెడ్డి, జహంగీర్, సురేందర్ రెడ్డి, శ్రీరాములు గౌడ్, లబ్దిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ డైరీ ఆవిష్కరణ

మానవ హక్కుల ప్రజా రక్షణ సేవ సమక్షంలో 2025 నూతన సంవత్సరం డైరీని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ హెచ్‌ఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులతో మాట్లాడుతూ ప్రజా రక్షణకు ఎల్లవేళలా కృషి చెయ్యాలని సూచించారు. తదనంతరం శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద పలు కాలనీల నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి వారి కాలనీలలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. శ్రీశైలం గౌడ్ వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి ఆయా కాలనీ అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొంపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఉపేందర్, అడ్వైసర్ ఉప్పల రమేష్ గుప్త, మంజుల, పార్వతి, ఇమ్మడి రవి శంకర్, బాలస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. పేట్ బషీరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ హౌసింగ్ బోర్డ్, విద్యుత్ శాఖ, జీహెచ్‌ఎంసీతో పాటు పలు విభాగాల అధికారులు, నియోజకవర్గంలోని దుండిగల్, డి. పోచంపల్లి, బహదూర్ పల్లి, బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల లబ్దిదారులతో మౌలిక వసతుల కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చి వారు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విశాలవంతమైన గదులతో కూడిన ఇండ్లను నిర్మించి ఇచ్చారన్నారు. లబ్దిదారులకు తాగునీటి వసతి, విద్యుత్ సదుపాయం, రోడ్లతోపాటు ఇతర మౌలిక వసతుల పనులను వెంటనే పూర్తి చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారు సంతోషంగా వారికి కేటాయించిన ఇండ్లల్లో నివాసం ఉండేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ఇప్పటికే బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని, రానున్న రోజుల్లో ఇండ్ల సముదాయాల నుంచి నగరంలోని అన్ని ప్రాంతాలకు చేరుకునేలా రవాణా సౌకర్యాన్ని కల్పించడంతోపాటు మౌలిక వసతులను పూర్తిచేస్తామన్నారు. కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ ఎల్లకంటి శ్రీను, నల్తూరి కష్ణ, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ రవీందర్ యాదవ్, హౌసింగ్ బోర్డ్ ఇంజినీరింగ్ ఈఈ పీవీ. రవీందర్, డిఈలు మారుతి, నరసయ్య, విద్యుత్ శాఖ డీఈఈ సత్తెమ్మ ఏఈ సిహెచ్. రమేష్, జీహెచ్‌ఎంసీ ఈఈ లక్ష్మీ గణేష్, డీఈ పాపమ్మ, దుండిగల్ ఏఈ సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడ ఆర్టీఏ ఆఫీస్‌కు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ లోక్‌సభ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మంగళవారం బండ్లగూడ ఆర్టీఏ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్టీవో కిష్టయ్య, ఏవో సునీత ఆయనకు పూలబోకే అందించి స్వాగతం పలికారు. ఎంపీ తన డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ కోసం రావడంతో ఆ మేరకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. దీనికోసం ఆయన అక్కడి నిర్దేశిత ఫార్మాట్‌లో దరాఖాస్తును నింపి అధికారులకు అందజేయగా.. అనంతరం ఆయనకు డ్రైవింగ్ లైసెన్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



గ్లోబల్ అలుమ్ని మీట్ గోడ పత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అల్యూమినైతో చురుకుగా సంబంధాలు కలిగి, శాస్త్రీయ, పరిశోధన, ప్రాజెక్ట్ అభివృద్ధిలో వారి సహకారం తీసుకోవాలని జేఎన్టీయూహెచ్ ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ డా. వి. బాలకిష్టా రెడ్డి అన్నారు. ఫిబ్రవరి 8,9 తేదీల్లో జేఎన్టీయూహెచ్ , అలుమ్ని డైరెక్టర్ డా. జే. సురేష్ కుమార్ , డిప్యూటీ డైరెక్టర్ డా. క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్లోబల్ అలుమ్ని మీట్‌కు సంబంధించిన గోడ పత్రికను మంగళవారం వీసీతో పాటు రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.వి. నరసింహారెడ్డి , డా. సింధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఫ్యాకల్టీ సభ్యులు, డైరెక్టర్లు, అల్యూమినై కమిటీ సభ్యులు పాల్గొని విద్యా అభివద్ధి, గ్లోబల్ కనెక్టివిటీ, సామాజిక సేవలపై ఆసక్తికర చర్చలపై చర్చించారు. యూనివర్సిటీ ప్రగతికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న పూర్వ విద్యార్థులు జేఎన్టీయూహెచ్‌లో ఒక చోట చేరి తమ అనుభవాలను పంచుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ప్రపంచీకరణతో విద్యా రంగంలో వస్తున్న మార్పుల నేపథ్యంలో, యూనివర్సిటీ తన గ్లోబల్ కనెక్టివిటీని మరింత పెంపొందించేందుకు నిర్ణయించిందన్నారు. అలుమ్ని రిజిస్ట్రేషన్లు 5000 నుంచి 18,000కి పెరిగాయని, ఈ మీట్ ద్వారా మరింత కలిసికట్టుగా పని చేయడానికి విశ్వవిద్యాలయం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. విద్యా సంస్థలో ఉన్న లోటుపాటులను తగ్గించడానికి అభివద్ధి పథకాలను ప్రతిపాదించారు. ఫెలోషిప్స్, హాస్టల్ సౌకర్యాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మెరుగు పరచడం పై దృష్టి పెట్టారు. పేద విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు, స్కాలర్‌షిప్‌లు అందించడం, హాస్టల్స్‌కి ఆధునిక సౌకర్యాలు కల్పించడం, నూతన రిసెర్చ్ సెంటర్లు ఏర్పాటుచేయడం, యూనివర్సిటీ ప్రగతికి నిధులు సేకరించేందుకు అల్యూమినై, కార్పొరేట్ సంస్థలు, ఇతర దాతల సహకారాన్ని వినియోగించుకోవాలని నిర్ణయించారు. ఫిబ్రవరిలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను త్వరలో విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, ఫ్యాకల్టీ, అల్యూమినై మధ్య అవగాహన పెంచడం, భాగస్వామ్యాలను మెరుగుపరచడం అనే లక్ష్యంతో నిర్వహించబడుతుంది. విద్యార్థుల ప్రతిభను గుర్తించి గోల్డ్ మెడల్స్, ఫెలోషిప్స్ అందించడం సామాజిక, విద్యా అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టుల ప్రారంభం. గతంలో జరిగిన ఈవెంట్ల విజయాలను గుర్తిస్తూ, ఈసారి మరింత పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రతి ఫ్యాకల్టీ, అల్యూమినై సభ్యుడు పాల్గొని, యూనివర్సిటీకి తమ సేవలను అందించాలని కోరారు.

సెయింట్ ఆంథోనీ విద్యాసంస్థలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

కొంపల్లిలోని సెయింట్ ఆంథోనీ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పాఠశాల డైరెక్టర్ నరిశెట్టి సుందర రాజు హాజరై మాట్లాడుతూ ప్రపంచం మొత్తం క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటుందని తెలిపారు. క్రిస్మస్ అనేది క్రీస్తు జన్మదినమని, మేరీ ద్వారా జీసెస్ ఈ ప్రపంచానికి వచ్చిన రోజు అన్నారు. క్రీస్తు ఒక చిన్న పశువుల పాకలో జన్మించారని, క్రిస్మస్ ద్వారా ప్రపంచ మానవాళికి ఆయన ద్వారా శాంతి, సందేశం అందిందని తెలిపారు. విద్యార్థి దశ నుంచి మీరు ఒక మంచి నిర్ణయం తీసుకొని మీ చదువులో కూడా బాగా రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు క్రిస్మస్ తాత వేషాధారణ, క్రీస్తు పుట్టుక గురించి విద్యార్థులు చేసిన దశ్య నాటిక ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నరిశెట్టి సరిత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సత్ జ్ఞాన్ హైస్కూల్లో ఘనంగా రెడ్ అండ్ వైట్ కలర్ డే, క్రిస్మస్ వేడుకలు..



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వర్ నగర్ సత్ జ్ఞాన్ హైస్కూల్లో మంగళవారం ఘనంగా " రెడ్ అండ్ వైట్ కలర్ డే"," క్రిస్మస్ సెలబ్రేషన్స్" నిర్వహించారు. ఎర్ర రంగు, తెల్ల రంగు ప్రాముఖ్యత గూర్చి నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులు ప్రదర్శించి విడమర్చి చెప్పిన విధానం విచ్చేసిన తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకుంది. అదేవిధంగా తెల్ల రంగు, ఎర్ర రంగులో ఉన్న పండ్లు, పువ్వులు, ప్రకతిలో లభించే వివిధ రకాల కూరగాయలు, వస్తువుల గూర్చి నత్య రూపంలో ప్రదర్శించారు. అలాగే క్రిస్మస్ పండుగ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన క్రీస్తు పుట్టుక, గొప్పతనం గూర్చిన నాటకం, నత్య ప్రదర్శన, నర్సరీ,ఎల్కేజీ,యూకేజీ విద్యార్థులు ప్రదర్శించిన మాస్ డ్రిల్ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లయన్ చింతల మల్లేశం మాట్లాడుతూ.. జీసస్ ఏసు ప్రబోధించిన దయా కరుణ ప్రేమ, త్యాగం ప్రతి ఒక్కరూ ఆచరించి అనుసరించే బోధనలని తెలియజేశారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



బస్తీ దవాఖానాల్లో మందుల కొరత తీర్చాలి



- సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్, కూకట్‌పల్లి శాఖ కార్యదర్శి పల్లి ధర్మారావు

నవతెలంగాణ - కూకట్‌పల్లి

బస్తీ దవాఖానాల్లో మందుల కొరత తీర్చాలని సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్, కూకట్‌పల్లి శాఖ కార్యదర్శి పల్లి ధర్మారావు, ఎల్లమ్మ బండ శాఖ నాయకులు ఎం రాములు కోరారు. కూకట్‌పల్లి మండలంలోని హనుమాన్ నగర్ బస్తీ దవఖానాతో పాటు అన్ని బస్తీ దావఖానాలకు మందులు అందించాలని, రక్త పరీక్షలు నిర్వహించాలని కోరుతూ సీపీఐ(ఎం) కూకట్‌పల్లి శాఖ, మండల కమిటీ ఆధ్వర్యంలో, ఎల్లమ్మబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విజయ చంద్రకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్తీ దవాఖానాలలో మందుల కొరత ఉండటం, రక్త పరీక్షలు నిర్వహించకపోవడం వలన, షుగర్, బీపీతో బాధపడుతున్న రోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రయివేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకోవాలంటే వేల రూపాయలు ఖర్చు అవుతుందని, రెక్కాడితే గాని డొక్కాడని నిరు పేదలు, వేల రూపాయలు ఖర్చు చేసి వైద్యం చేయించుకోవడం అంటే గగనం అయిపోతుందన్నారు, కావున కూకట్‌పల్లి మండలంలో ఉన్న అన్ని బస్తీ దవాఖానాలలో మందులు అందుబాటులో ఉంచాలని, రక్త పరీక్షలు నిర్వహించాలని, అలాగే ఏఎన్ఎం కార్యకర్తలను పెట్టాలని ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను కోరారు. పై అధికారుల దష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎం శంకర్ తెలిపారు.

ఘనంగా కాన్వోకేషన్ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లోని ప్రముఖ పీజీడీఎం కళాశాల ఐసీబీఎం-స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎక్సలెన్స్ (ఐసీబీఎం-ఎస్‌బీఈ) 2022-24 బ్యాచ్ 17వ కాన్వోకేషన్ వేడుకలను విజయవంతంగా నిర్వహించింది. ఐసీబీఎంకళాశాల డైరెక్టర్ - ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ షంషుద్దీన్ జరార్ , తన స్వాగత ప్రసంగం తో వేడుకలను ప్రారంభించారు. ఆపై ప్రొఫెసర్ పి. నారాయణ్ రెడ్డి, డైరెక్టర్ జనరల్, తన ఉత్సాహభరితమైన ప్రసంగాన్ని ఇచ్చారు. ముఖ్య అతిథి డా. టి.వి.రావు, చైర్మెన్, టీవీఆర్ఎల్ఎస్ అండ్ ఈఎక్స్ ప్రొఫెసర్ ఐఐఎం(ఏ), గౌరవ అతిథులుగా శ్రీనివాస్ సీఆర్, సీహెచ్ఆర్ఓ అండ్ వైస్ ప్రెసిడెంట్, హ్యూమన్ పొటెన్షియల్ డెవలప్‌మెంట్ అండ్ అడ్మిన్, ఎన్‌ఎసీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, నెడ్ మోడీ, కంట్రీ హెడ్ అండ్ ఎగ్జిక్యూటివ్ మేనేజింగ్ డైరెక్టర్, న్యూమార్క్, షాలిని కె, గ్లోబల్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ - డిజిటల్ ఇండస్ట్రీస్, ఏపీఏసీ, సిమెన్స్ ఏజీ పాల్గొన్నారు.

చైర్‌పర్సన్ డాక్టర్ రీతు జరార్ మాట్లాడుతూ ఐసీబీఎం-ఎస్‌బీఈ కళాశాల ఎస్ఏక్యూస్ గుర్తింపు పొందిందని, ఏఐసీటీఈ ఆమోదించబడిందని చెప్పారు. కార్యక్రమ విజయవంతానికి కృషి చేసిన విశిష్ట అతిథులకు, అధ్యాపకులకు, సిబ్బందికి, విద్యార్థులకు అకాడమిక్స్ డీన్ డాక్టర్ జితేందర్ గోవిందని హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమాన్ని ముగించారు

రాజధాని పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట.

జగద్గిరిగుట్ట పరిధి పాపిరెడ్డినగర్ ప్రాంతంలో గల రాజధాని పాఠశాలలో మంగళవారం పాఠశాల క్యాంపస్ గ్రౌండ్‌లో "సెమీ క్రిస్మస్"వేడుకలు విద్యార్థుల నడుమ కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి పండుగ విశిష్టతను తెలియజేస్తూ పాఠశాలలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రిస్టియన్ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు యాద రేణుక గుప్త,యాద కార్తీక్ గుప్తా,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



త్రిపుర గవర్నర్‌ను కలిసిన సెయింట్ ఆంథోనీ డైరెక్టర్ ఎన్‌పీ సుందర్ రాజు



నవతెలంగాణ-దుండిగల్

కొంపల్లిలో క్రిస్మస్ వేడుకలకు హాజరైన త్రిపుర గవర్నర్ ఇంద్ర సేన రెడ్డిని సెయింట్ ఆంథోనీ విద్యాసంస్థల డైరెక్టర్ నరిశెట్టి సుందర రాజు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఫిబ్రవరి లో నిర్వహించబోయే సెయింట్ ఆంథోనీ విద్యా సంస్థ సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఈ సందర్భంగా ఆహ్వానించామని, ఆయన సానుకూలంగా స్పందించారని డైరెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పూదోట అరుల్ రాజు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు మల్లవరపు ధన్ రాజు,నరిశెట్టి లిఖిత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మన్నిక తెలుగు దినపత్రిక
5
ఎల్బీనగర్ -మహేశ్వరం
బుధవారం | డిసెంబర్ 25, 2024 | www.navatelangana.com

క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఏసీపీ మహమ్మద్ గౌస్



నవతెలంగాణ-చంపాపేట్

క్రిస్మస్ మానవాళికి కరుణ, శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, బోధిస్తుందని సంతోష్ నగర్ ఏసీపీ మహమ్మద్ గౌస్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం కిస్మస్ సందర్భంగా ఏసీసీ, ఐఎస్ సదన్ సీఐ నాగరాజును పులువురు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ కమిటీ సభ్యులు అడ్వకేట్ శ్రీ కిషన్ శర్మ ఆల్ జోన్ జనరల్ సెక్రెటరీ ఖాజా ఘుజవుద్దీన్ ఆధ్వర్యంలో సంతోష్ నగర్, ఐఎస్ సదన్, మాదన్నపేట్ పీస్ కమిటీ సౌత్ ఈస్ట్ జోన్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్ కమిటీ సభ్యులు, సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్, సయ్యద్ అబ్దుల్ అజీమ్, మహమ్మద్ కాజా సలీం తదితరులు పాల్గొన్నారు.

ఆఫీసుకెళ్లి వచ్చే సరికి ఇంట్లో చోరీ

నవతెలంగాణ-హయత్‌నగర్



ఆఫీసుకు వెళ్లి వచ్చే సరికి ఓ ఇంట్లో చోరీ జరిగిన ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్సూరాబాద్‌లోని హిమపురి కాలనీలో నివాసం ఉంటున్న సోమసాని సతీష్ రెడ్డి.. ఈ నెల 23న తన ఇంటికి తాళం వేసి మలక్ పేటలోని తన కార్యాలయానికి వెళ్లి, తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా బీరువాలో ఉన్న బట్టలు, బంగారు, వెండి వస్తువులు చిందర వందరగా పడి ఉన్నాయి. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి తన ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, 4తులాల వెండి ఆభరణాలను చోరీ చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కేంద్రానివి ప్రజా వ్యతిరేక విధానాలు

- కేంద్రం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఎండీ అబ్బాస్



నవతెలంగాణ - చంపాపేట్

- కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మహమ్మద్ అబ్బాస్ అన్నారు. సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ కే. శేఖర్ 14వ వర్ధంతి సభను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రం విభజించు, పాలించు పద్ధతిలో ముందుకెళ్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండి ఐకమత్యంగా ఉన్నప్పుడే దేశ భవిష్యత్ బాగుంటుందని అన్నారు. ఆదాని, అంబానీ లాంటి వాళ్ళ వ్యాపారాలకు లక్షల కోట్లను లోన్ల రూపంలో ఇచ్చి మాఫీ చేస్తుంది కానీ... అభివృద్ధి పథకాలకు మాత్రం నిధులు లేవంటోందని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రశ్నించేవారిని దేశద్రోహులని, నాన్ బైలేబుల్ కేసులు పెడుతోందని ఆరోపించారు. కులం, మతం పేరుతో ప్రజలను విడగొట్టి, ఈ రాజ్యాంగాన్ని రద్దుచేసి హిందూత్వ మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని భావిస్తోందని ఆరోపించారు. ఆ పరిస్థితుల్లోనే రాజ్యసభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమాన పరిచారని గుర్తుచేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై ప్రమాణం చేసి మంత్రి పదవిని చేపట్టి.. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అమిత్ షా అజ్ఞానానికి నిదర్శనం అని అన్నారు. పార్లమెంట్‌లో ఆదానిపై జరుగుతున్న చర్చను పక్కదారి పట్టించడానికి అంబేద్కర్‌ను అవమానించి ప్రజల దృష్టిని మళ్లించారని మండిపడ్డారు. పార్లమెంట్ సభ్యులపై దాడికి దిగారని మరో కొత్త డ్రామాను లేవనెత్తి, మళ్లీ అసలైన ప్రజల సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడం పార్లమెంట్ వ్యవస్థకే విఘాతం కలిగించడం అవుతుందని, ఇది నీచమైన రాజకీయమని విమర్శించారు. పార్లమెంట్లో ప్రజల సమస్యలపై చర్చించాల్సింది పోయి ఇలాంటి డ్రామాలకు తీరదీస్తున్న అమిత్ షా కేంద్రమంత్రికి అనర్హుడు అని పేర్కొన్నారు. అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను, ఆయన లేవనెత్తుతున్న డ్రామాలను ప్రజలంతా ఐకమత్యంతో ఆందోళన, పోరాటాలు చేసి తిప్పి కొట్టినప్పుడే కామ్రేడ్ శేఖర్‌కు నిజమైన నివాళి అని అన్నారు. హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకులు ఏం బాలు అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమంలో జి. విట్టల్, ఎం. శ్రావణ్ కుమార్, ఎం. శ్రావణ్ కుమార్, ఎమ్మిన, లక్ష్మమ్మ, జంగయ్య, అబ్దుల్లాతీఫ్, జంగయ్య, అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజలకు బేషరతుగా అమిత్ షా క్షమాపణ చెప్పాలి'





నవతెలంగాణ - బడంగ్‌పేట్

పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అవమానపరిచే విధంగా మాట్లాడడం సిగ్గు చేటని, అందుకోసం దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్, బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇబ్రం శేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రంగారెడ్డి జిల్లా బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో అధినేత్రి బెహెన్జి మాయావతి ఆదేశానుసారం భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. తర్వాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్, రాష్ట కార్యదర్శి గ్యార జగన్, జిల్లా ఇంచార్జి దొడ్డి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు, మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు బహుగుణ నాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- చంపాపేట్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా



చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముసరాంబాగ్ ఎక్స్‌రోడ్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాగిల్ల దయానందరావు, హైదరాబాద్ ఇంచార్జి అలోగోళ్ల రమేష్, హైదరాబాద్ డిస్టిక్ ప్రెసిడెంట్ వై.వి గిరి మహారాజు, ఉపాధ్యక్షులు, మని బాబు, కార్యదర్శి ఆడపు లక్ష్మణ్, కోశాధికారి నిమ్మ రాజకుమార్, ప్రధాన కార్యదర్శి సోనూసూద్ వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్‌నగర్

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రెంటాల కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంగళవారం హయత్ నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లయ్య, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర మహేందర్, మహిళా నాయకురాలు జానమ్మ, వైఫ్‌ఆఫ్(ధనరాజు) కాంగ్రెస్ పార్టీ గెటప్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు పృథ్వీరాజ్, శ్యామ్ సుందర్ రెడ్డి, ఎల్బీనగర్ ఎస్సీ సెల్ కన్వీనర్ నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవ్వ నరసింహారావు, చుక్క వెంకటేష్, కవాడి పెంటయ్య పాల్గొన్నారు.



స్వయం ఉపాధితోనే మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యం



మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, స్వయం ఉపాధితోనే మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గల ప్రజాభవన్‌లో జన శిక్షణ అభియాన్ రంగారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టుమిషన్, బ్యూటీషియన్ కోర్సు పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని కోరారు. స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి,నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బొల్లపల్లి కుమార్, జనశిక్షణ అభియాన్ డైరెక్టర్ రాంమోహన్, జన శిక్షణ అభియాన్ సభ్యులు విజయలక్ష్మి, పద్మావతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పాక్సో కేసులో నిందితుడికి జైలు శిక్ష



బాధితురాలికి లక్ష పరిహారం

నవతెలంగాణ-హాయత్ నగర్

పోక్సో కేసులో మైనర్‌పై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి రెండు ఏండ్లు జైలు శిక్ష పడింది. ఆనంద్ నగర్, బండ్లగూడకు చెందిన రామ్ కుమార్.. ఇతని స్వస్థలం ఉత్తర ప్రదేశ్. 2020లో ఇతనిపై ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో పూర్తి ఆధారాలతో మంగళవారం నిందితుడికి రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 3వేల జరిమానా విధించింది. అదేవిధంగా బాధితురాలికి ఒక లక్ష రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.

డ్రగ్స్ రహితంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి



యాంటీ నార్కోటిక్ చీఫ్ సందీప్ శాండిల్య

నవతెలంగాణ-హయత్‌నగర్

నూతన సంవత్సర వేడుకలను డ్రగ్స్ రహితంగా యువత నిర్వహించుకోవాలని తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ చీఫ్ సందీప్ శాండిల్య పిలుపునిచ్చారు. మంగళవారం హయత్‌నగర్‌లో ఉన్న వార్డ్ అండ్ డీడ్ పాఠశాలలో 500మంది ఎన్‌సీసీ విద్యార్థులకు ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించి, డ్రగ్స్‌కు బానిసైన సెలబ్రిటీలు వారి జీవితాలను నాశనం చేసుకుని, మృత్యువాత పడిన వారి గురించి వివరించారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వారి బుద్ధి మందగిస్తుందని సూచించారు. తెలంగాణలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పబ్స్, హెూటల్స్, రిసార్ట్స్ నిర్వాహకులు డ్రగ్స్ లేకుండా వేడుకలు నిర్వహించుకోవాలని, లేకపోతే డగ్స్ స్లీపర్స్‌తో ప్రత్యేక టీమ్‌ల నిఘా ఉందని తెలిపారు. రాచకొండలో 253 డ్రగ్స్ కేసులు నమోదయ్యాయి..30మందికి జీవిత ఖైదు విధించగా సుమారు 88కోట్ల రూపాయల విలువ గల డ్రగ్స్ సీజ్ చేశామని యాంటీ నార్కోటిక్ రాచకొండ యూనిట్ డీఎస్పీ రమేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యాంటి అవేర్ నెస్ టీమ్ డీ ఎస్ పీ సుబ్బిరామిరెడ్డి, హయత్ నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు,యాంటీ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు రామ్ ప్రసాద్, శ్రీనివాసులు, తెలంగాణ 3ఎన్‌సీసీ బెటాలియన్ హైదరాబాద్ గ్రాఫ్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

సహకార బ్యాంకు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం నూతన క్యాలెండర్(2025)ను మంగళవారం టెస్కాబ్ వైస్ చైర్మెన్, డీసీసీబీ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందించడమే సహకార సంఘాల లక్ష్యమని అన్నారు. సహకార సంఘాల సేవలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో డీసీసీబీని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మెన్ వంగేటి లక్ష్మా రెడ్డి, తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్లు సామ సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి, శీలం నర్సింహా లక్ష్మమ్మ, కార్యదర్శి రాందాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఫోర్జరీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తులు అరెస్ట్



నవతెలంగాణ-హయత్‌నగర్

ఫోర్జరీ డాక్యుమెంట్ తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసిన ముగ్గురు వ్యక్తులను హయత్‌నగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రీన్‌వుడ్ కాలనీ, కర్మాన్ ఘాట్‌కు చెందిన ముడవత్ దీప్లా నాయక్, నందన వనం కాలనీకి చెందిన కీతవత్ పూల్ సింగ్, నందనవనంలో నివాసం ఉంటున్న మాచగోని రంగయ్య అబ్దుల్లాపూర్‌మెట్, బిరాదర్ మారుతి, స్వామి నాయక్, రమేష్ నాయక్‌తో కొంతమంది వ్యక్తులు కలిసి చాలాకాలంగా ఎటువంటి రిజిస్ట్రేషన్లు జరగని ప్లాట్లను గుర్తించారు. దాని సీసీ కాపీల ద్వారా ఒరిజినల్ డాక్యుమెంట్‌లాగా ఫోర్జరీ డాక్యుమెంట్ తయారు చేసి, ఆ డాక్యుమెంట్స్ ద్వారా అమాయకులను మోసం చేసి పెద్ద అంబర్ పేటలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. గండి చెరువు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 183, 186, 187, 188, 189లోని చాలాకాలంగా రిజిస్ట్రేషన్ జరగని కొన్ని ప్లాట్లను వీళ్లు గుర్తించి, ఆ ప్లాట్ ల యొక్క సీసీ కాపీ ద్వారా ఫోర్జరీ డాక్యుమెంట్ తయారు చేసి నకిలీ వ్యక్తుల ద్వారా, ఫోర్జరీ డాక్యుమెంట్ల ద్వారా ఉషాకిరణ్ మూవీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కి, మార్గదర్శి ఫైనాన్స్‌కి విక్రయించేశారు. వీళ్లు చేస్తున్న మోసాన్ని గుర్తించిన ఒక ప్లాట్ ఓనర్ వాణి భర్త శ్యామ్ ప్రసాద్ ఫిర్యాదు పై వారందరిపై కేసు నమోదు చేశారు. మూడవత్ దీప్లా నాయక్, కితావత్ పూల్ సింగ్, రంగయ్యలను అరెస్టు చేసి మంగళవారం రిమాండ్ కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు.

అయ్యప్ప స్వామి పూజలో ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ-దిల్‌సుఖ్‌నగర్

ఆర్కేపురం డివిజన్‌కు చెందిన అయ్యప్ప స్వాములు నిర్వహించిన పూజకు తెలంగాణ యువజన కాంగ్రెస్ నేత చిలుక ఉపేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ కుంచారపు సురేంద్ర కుమార్, టి. రమేష్, డైరెక్టర్ శ్రీశైలం, అయ్యప్ప స్వాములు శ్రావణ్, గణేష్, సాయి, కుమార్, ప్రవీణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నాదర్‌గుల్ వెళ్లే ప్రధాన రహదారి పరిశీలన



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన నేటికీ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయలేదని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ సూర్లగంటి అర్జున్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బడంగ్‌పేట్ నుండి నాదర్గుల్ వెళ్లే ప్రధాన రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రోడ్డుపైన ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి.. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రోడ్ల అభివృద్ధి కోసం హెచ్ఎండిఏ నుండి నిధులు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రోడ్డు నిర్మాణ పనులను చేపట్టని పక్షంలో మార్చి వస్తే మంజూరైన నిధులు రద్దు అవుతాయని అధికారులకు గుర్తుచేశారు. అంతేకాకుండా సర్కిల్ ఎక్కడైతే ఏర్పాటు చేస్తున్నారో రోడ్డు వెడల్పు చేసే పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సరస్వతి, డీఈఈ నరసింహా రాజు, ఏఈ వినీల్ గౌడ్, సీనియర్ నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, యాతం పవన్ కుమార్ యాదవ్, చుక్క శివ కుమార్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

'సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా'





నవతెలంగాణ-దిల్ సుఖ్ నగర్

మలక్‌పేట మార్కెట్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హైదరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ చేకోలేకర్ లక్ష్మి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మార్కెట్ లో నెలకొన్న సమస్యలపై పాలకవర్గ సభ్యులతో కలిసి మంగళవారం మార్కెట్ ప్రాంగణంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానంగా రైతుల పంటకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల రైతుల, తెలంగాణ నుంచి వచ్చే రైతుల పంటలను రాత్రి వేళల్లో దొంగలు చోరీకి పాల్పడుతున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఏర్పడిందని, రైతుల విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాలు మరిన్ని పెంచి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అదే విధంగా సెక్యూరిటీ గార్డులను కూడా పెంచి రాత్రి వేళల్లో రైతు పంట చోరీకి గురి కాకుండా చర్యలు తీసుకుంటానన్నారు. గత నలభై ఏండ్ల కిందట ఏర్పాటు చేసిన షెడ్లు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, రైతు విశ్రాంతి గదులు, మూత్ర శాలలు నేటికీ కొనసాగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. మార్కెట్‌లో మౌలిక సదుపాయాలు లేక రైతులు, వ్యాపారులు, వినియోగదారులు, అధికారులు, ఆఖరికి మార్కెట్ సిబ్బంది కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు.

పీసీసీ ప్రధాన కార్యదర్శి చేకోలేకర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మార్కెట్‌ను అభివృద్ధి చేయకుండా మార్కెట్‌ను భ్రష్టు పట్టించారని ఆరోపించారు. గత పాలకవర్గం రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ మార్కెట్‌లో అడుగు పెట్టాలంటే దుర్గంధమైన దుర్వాసన వస్తుందని.. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా అమలు కావడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, పన్నాల రాజేందర్ రెడ్డి, మహ్మద్ షకీల్, ఎం.సుల్తానా, కిషన్ సింగ్, సాయి, దగ్గు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



గడ్డి అన్నారం కార్పొరేటర్ మహేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని గడ్డి అన్నారం కార్పొరేటర్ బద్దం మహేశ్వర్ రెడ్డి అన్నారు. సరూర్నగర్ స్టేడియంలో యువ జూనియర్ కళాశాల వనస్థలిపురం మరియు దిల్‌సుఖ్‌నగర్ శాఖల విద్యార్థులకు రెండు రోజులపాటు నిర్వహించే స్పోర్ట్స్ మీట్ 2024 స్పోర్ట్స్ వేడుకలను అంబర్‌పేట మండల ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డితో కలిసి మంగళవారం కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ కళాశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ నందికంటి భాస్కర్ మాట్లాడుతూ.. ఈ స్పోర్ట్స్ మీట్ రాబోయే పరీక్షలకు, విద్యార్థుల మనోవికాన్ని పెంపొందించడంలో ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ ది పిన్సిపాల్ లక్ష్మీ శారద, అడ్మిన్ పిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, వనస్థలిపురం బ్రాంచ్ ప్రిన్సిపాల్, వి. శ్రీనివాస్, అడ్మిన్ పిన్సిపాల్, ఎం.అనిల్ , కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-చంపాపేట్

చంపాపేట్ డివిజన్ కర్మన్‌ఘాట్ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, సరదా ఆటల-పోటీలు, శాంతాక్లాస్ వేషధారణలు, యేసు జననం గురించి సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో విజయం, సతీష్, ఆర్.ఐ. రవీందర్రెడ్డి, ప్రైమరీ కోఆర్డినేటర్ కామేశ్వరి, ప్రీప్రైమరి కోఆర్డినేతుర్ ప్రీతి, ప్రిన్సిపాల్ ఫణి మాధవి, వైస్ ప్రిన్సిపాల్ సుందర్ సింగ్, ప్రైమరి ఇంచార్జి లక్ష్మి, ప్రీప్రైమరి ఇంచార్జి పద్మావతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయని లార్డ్స్ ఒలింపియాడ్ సత్తాను మరోసారి చాటి చెప్పిందని లార్డ్స్ విద్యా సంస్థల చైర్మెన్ సిద్దాల బీరప్ప అన్నారు. అనంతరం ఈ పోటీ ప్రపంచంలో కుల, మతాలకు అతీతంగా రాణించాల్సిన ఆవశ్యకత గురించి విద్యార్థులందరికీ చక్కగా వివరించారు. లార్డ్స్ విద్యా సంస్థల వైస్ చైర్మెన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే విద్యార్థుల మదిలో సర్వమత విలువలు కలిగిన పౌరులుగా తీర్చి దిద్దే విధంగా ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వడంలో లార్డ్స్ విద్యాసంస్థలు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ విద్యా సంస్థల డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాయా క్రిస్మస్ కార్నివాల్

నవతెలంగాణ-సిటీబ్యూరో

క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని అశోక వన్ మాల్ త్సాహభరితమైన, మాంత్రిక అశోక వన్ క్రిస్మస్ కార్నివాల్‌ను ప్రారంభించింది. కార్నివాల్ సమయంలో కస్టమర్‌లు రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషిన్, టీవీ, సౌండ్ బార్, మొబైల్ ఫోన్‌తో సహా విలాసవంతమైన బహుమతులను గెలుచుకునే అవకాశం ఉంది. రూ.5వేలు లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు చేసే దుకాణదారులు లక్కీ డ్రాకు అర్హత సాధిస్తారు, ఐదుగురు విజేతలు ప్రకటించబడతారు. ప్రత్యక్ష ప్రదర్శనలు, ఇంటరాక్టివ్ యాక్టివిటీలు, పార్టిసిపేటింగ్ స్టోర్‌ల నుంచి ప్రత్యేకమైన డిస్కౌంట్‌ల ద్వారా మాల్ ఉత్సవ స్ఫూర్తిని మరింత మెరుగుపరుస్తుంది. ప్రతి సందర్శకుడికీ చిరస్మరణీయమైన సెలవు అనుభవం ఉండేలా చూస్తుంది.

కాప్రా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌పై దాడిని ఖండిస్తున్నాం

- టీజీటీఏ/టీజీఆర్‌ఎస్‌ఏ



నవతెలంగాణ-సిటీబ్యూరో

విధి నిర్వహణలో భాగంగా కాప్రా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు టీజీటీఏ/టీజీఆర్‌ఎస్‌ఏ తెలిపింది. ఈ మేరకు మంగళవారం టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు రాములు, జనరల్ సెక్రటరీలు పూల్ సింగ్, పాక రమేష్, టీజీఆర్‌ఎస్‌ఏ రాష్ట్ర ప్రెసిడెంట్ రాంరెడ్డి, జనరల్ సెక్రెటరీ భిక్షం, టీజీటీఏ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రాజేష్, సెక్రెటరీ హసీనా, కలెక్టరేట్ సిబ్బంది ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడానికి విధి నిర్వహణలో భాగంగా సర్వే నెంబర్ 645, 646 ప్రభుత్వ భూమి దేవేందర్‌నగర్, జవహర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా వెలసిన మూడు అక్రమ కట్టడాలను తొలగించే క్రమంలో కాప్రా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమేష్‌పై దుండగులు జరిపిన దాడిని ముక్త కంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నామనీ, ఇది హేయమైనదనీ, క్షమార్హం కాదనిగా తెలియజేస్తూ, దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా పోలీస్, ఉన్నతాధికారులు చూడాలని కోరారు.

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE : AT BHONGIR
I.A.NO. 286 of 2023
IN
I.A.NO. 282 of 2016
IN
O.S.NO. 125 OF 2012

BETWEEN:
GUMMI RAM REDDY & OTHERS
.... Petitioners / Petitioners/ Plaintiffs
AND
KANDAGATLA YADI REDDY & Others
.... Respondents/ Respondents/ Defendants

Notice

To,
(R-13) Babu Mogulla Surya Praksh S/o. Venkata Swamy, aged 60 years, Occ: Employee, R/o. H.No. 16-9-794, Old Malakpet, Hyderabad.

Please take notice that the above named Petitioners filed the suit for DECLARATION OF TITLE AND RECOVERY OF POSSESSION on the File of Honble Prl. District Judge, At Bhongir and the above said IA for section 5 of Limitation ACT is posted to **06-01-2025** for your appearance. In spite of this notice if you the above named **Respondents No. 13** fails to appear before the above said court on **06-01-2025 at 10:30 A.M** either in person or through an advocate in case of your absence on the said date and time before the said court, the matter will be decided as set exparte.

(By order of the Hon ble court)
M. RAVI KUMAR
Advocate
H.No. Plot No. 82 & 83, Road No.1,
Sri Venkateshwara Colony,
Hasthinapuram Central,
RANGAREDDY Dist
Cell No. 9440140870

IN THE COURT OF THE HON'BLE VI ADDL.DISTRICT JUDGE- RANGA REDDY DISTRICT, AT: KUKATPALLY
I.A.NO.2064 OF 2024
IN
O.S.NO.212 OF 2024

BETWEEN:
Sri.Pudota Jaya Prasad Raju
....Petitioner/Plaintiff
AND
Sri.Panyala Srinath Reddy & Others
...Respondents/Defendants

To.
1).Sri.Panyala Srinath Reddy, S/o. P.Bhoopathi Reddy, Aged about 40 years, Occ: Employee, R/o. H.No.3-3-86, Bagh Ameer, Kukatpally, Rangareddy District
2).Smt.Garapati Indira, W/o.Sri. Manoj Kumar Baddapuri, Aged about 39 years, Occ: House Wife, R/o.H.NO.2-78/F. Padmashali Vada, Gullkota, Adilabad, T.S.
3).Smt.Mounika Baddapuri, D/o. Sri. Bakkanna Baddapuri, Aged about 34 years, Occ: House Wife, R/o.H.No.2-78/F. Padmashali Vada, Gullkota, Adilabad, T.S.
Defendant No.1 to 3 are represented by their GPA Holder Sri. Madhu Andem, S/o.Sri.Andem Ram Reddy, Aged about 46 yrs, Occ: Business, R/o.Flat No.407, Sri.Tirumala Towers, Revenue Board Colony, Lane beside Konark Diagnostics, Gaddiannaram, Saroonagar, Ranga Reddy District.
4).Sri.Madhu Andem, S/o.Sri. Andem Ram Reddy, Aged about 46 years, Occ: Business, R/o.Flat No.407, Sri.Tirumala Towers, Revenue Board Colony, Lane beside Konark Diagnostics, Gaddiannaram, Saroonagar, Ranga Reddy District.
(RESPONDENT NOS.1 TO 4/ DEFENDANTS NO.1 TO 4)

Please take notice that the petitioners/Plaintiffs filled the above Petitions i.e.I.A.NO. 2064 OF 2024 in O.S. 212 of 2024 on the file of Hon'ble VI Addl. District Judge, Ranga Reddy District at Kukatpally against above mention Respondent No. 1 to 4 /Defendant No. 1 to 4 in the above said suit. The said I.As stands posted on 20-01-2024 for your appearance. Therefore you should be present in person or through advocate on the aforesaid date at 10:30A.M. otherwise you will be set exparte on the said day and the IA No. 2064 of 2024 will be decided on merits.

//By Order of the Court//
V.SRINIVAS
P.SRINIVAS
PREETAM M, Advocates
Resi: H.No.8-2-268/C/10, Road No.3, Arora Colony, Banjara Hills, Hyderabad-34

NOTICE
IN THE COURT OF Asst. COMMISSIONER OF LABOOR COURT - IV HYDERABAD (ACL-IV)
E.C. NO: 56 OF 2023(NF)

Between:
Pannala papaiah @ Pannala papi Reddy
....Petitioner/s.
AND
Sama Prabhakar Reddy & another
....Respondent/s

To
R.1) Sama Prabhakar Reddy S/o Madhava Reddy Age: Major Occ: Business R/o H.No. 18-1-337/B/22/A, Phool Bagh, Chandrayanagutta, Falak numa, Hyderabad, Pin: 500059. (Owner of Tanker Lorry bearing No. TS- 01UC- 0155)
...

Take notice that the above named Petitioner/s filed the above case for grant of compensation against you and the said case is posted to 21-01-2025 for your appearance.

Therefore, you are hereby informed to be present on 21-01-2025 at 10:30 A.M, in person or through Pleader before the above said court, failing which the matter will be decided against your absence.

(BY ORDER OF THE COURT)
R. BHUPAL REDDY,
PADAM SEENAIAH,
Advocate, Nalgonda.
Place: Nalgonda
Dt. 21.12.2024

IN THE COURT OF HON'BLE XI ADDITONAL CHIEF JUDGE; CITY CIVIL COURT AT HYDERABAD
O.S No. 32 OF 2021

Between:
K. Srinivas Rao ...Plaintiff
AND
1 K. Kishan Rao died per Lrs & others ...Defendants

To,
P. Neelaveni, W/o. P. Tirupathi Rao, D/o. Late K. Kishan Rao, Aged about 55 years, Occ: Household, R/o. Plot No. 83, Narayanadri Nilayam, Shanti Nagar, Kukatpally, Hyderabad ... Defendant No. 6

Take notice that the above Suit is filed against you and others for Injunction etc is posted for your appearance on **23-01-2025** at 10:30 a.m. You are therefore hereby directed to enter appearance on the said date of hearing either in person or through your counsel duly instructed on the said date of hearing, failing which the matter would be heard and determined in accordance with law.

Issued under the orders of the Court on this the 12th day of December 2024 at Hyderabad
G.ARUN
Advocate
204 & 205, 4-1-969/7 & 470, Second Floor, "Pushp", Ahuja Estate, Abids, Hyd-500001.

IN THE COURT OF HON'BLE XI ADDITONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
I.A. No. 258 OF 2021
IN
O.S No. 32 OF 2021

Between:
K. Srinivas Rao ...Petitioner/Plaintiff
AND
K. Kishan Rao died per Lrs & others ...Respondents/Defendants

To,
P. Neelaveni, W/o. P. Tirupathi Rao, D/o. Late K. Kishan Rao, Aged about 55 years, Occ: Household, R/o. Plot No. 83, Narayanadri Nilayam, Shanti Nagar, Kukatpally, Hyderabad ...Respondent No. 6/ Defendant No. 6

Take notice that the above Suit is filed against you and others for Injunction restraining them from creating third party interest in respect of Petition schedule property is posted for your appearance on **23-01-2025** at 10:30 a.m. You are therefore hereby directed to enter appearance on the said date of hearing either in person or through your counsel duly instructed on the said date of hearing, failing which the matter would be heard and determined in accordance with law.

Issued under the orders of the Court on this the 12th day of December 2024 at Hyderabad
G.ARUN
Advocate
204 & 205, 4-1-969/7 & 470, Second Floor, "Pushp", Ahuja Estate, Abids, Hyd-500001.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి : చౌటుప్పల్
O.S.No. 1010 OF 2021

Between:
రల్ఫ్ మొగ్గు తండ్రి ఇబ్రహీం మొగ్గు **R/by M.** బాలరాయుడు
... వాది
మరియు
మల్కాజగిరి క్రిష్ణ మరియు ఇతరులు
... ప్రతివాదులు

TO
D18 -D. విజయానంద్ తండ్రి డి.ఎల్.ఎన్. మూర్తి, వయస్సు: 68సం. వృత్తి : వ్యాపారం, చిరునామా : ఇం.నె. 1-1-405/1, గాంధీనగర్, మలమాలి చర్చి, న్యూ బాకారం, సికింద్రాబాద్, హైదరాబాద్, 500080.

పైన తెలిపిన వాది మీపైన మరియు ఇతరులపైన ఇంజక్షన్ దావా వేసి ఉన్నారు. పై కేసులో ప్రతివాది అయిన మీకు అనేక పర్యాయములు సమన్లు పంపినను అందని కారణంగా ప్రతివాది అయిన మీకు పేపర్ ప్రకటన ఇవ్వడం ద్వారా తమరు నోటీసులు జారీ చేయమని పై కోర్టు వారు ఆదేశించడమైనది. కావునా తమరు ప్రత్యక్షముగా కానీ లేదా మీ న్యాయవాదిద్వారా కానీ ఏ విధమైన అభ్యంతరములు లేదా ఆక్షేపణలు గానీ ఉన్నచో పై కోర్టులో తేది : 07-01-2025 రోజున ఉదయం: 10:30 గం. హాజరై అభ్యంతరములు తెలుపగలరు. లేని యెడల కోర్టు వారు మీకు పరోక్షమున తీర్పు ఇవ్వగలరని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

(కోర్టు వారి అనుమతితో)
పి. బిక్షమయ్య,
న్యాయవాది,
చౌటుప్పల్
సెల్ : 9949378321.

IN THE COURT OF THE IInd ADDL CHIEF JUDGE CITY CIVIL COURTS, AT: HYDERABAD
I.A.No.3558/2024
In
I.A No. 224/2019
In
O.S No. 530/2009

Between:
N.Mahender & Ors.,
...Petitioners/Plaintiffs
AND
Smt.Lalitha @ Lalithabai & Ors.,
...Respondents/Defendants

Notice to Show Cause in I.A No. 3558/ 2024 to 13th, 15th, 16th, 31st, 32nd and 33rd Respondents/ Proposed Defendants

1.N.Sulochana Bai W/o Late N.Laxmi Narayana, Aged.75 Yrs, R/o H.No.9-1-34/15/44, Prashanti Nagar Colony, Lungerhouse, Hyderabad, Occ.household. -R13
2.Phoolmati Bai S/o Mohan Singh, Aged. 43 Yrs, R/o H.No. 14-11- 454, Machipuram, Hyderabad, Occ. household.- R15
3.Sunitha Bai W/o Mohan Singh, Aged.43 Yrs, R/o H.No.14-11-454 Machlipura, Hyderabad, Occ.household -R16
4.C.Shanta Bai W/o Late C.Yadgiri, Aged. Major, Occ. household. -R31
5.C.Dhanraj S/o Late C.Yadagiri, Aged. Major, Occ. service. -R32
6.C.Balraj S/o Late C.Yadagiri, Aged. Major, Occ. Service. -R33
(All R/o H.No.21-6-652, Cher lapura, Ghansi Bazaar, Hyd)
...Respondents/Proposed Defendants

The 13th, 15th, 16th, 31st, 32nd and 33rd Respondents/Proposed Defendants in I.A No.3558 2024 may please take notice that I.A No. 3558/ 2024 in O.S No.530/2009 stands posted to 21.01.2025 at 10.30 A.M on the file of the Hon 'ble IInd Additional Chief Judge, City Civil Courts, Hyderabad for appearance in person or, through pleader duly instructed your failing which the matter shall proceed Ex-parte.

//By Order of Court//
M/s.Rakesh Sanghi
Advocates
C-308, 3rd Floor, Upasana, 4-1-970, Ahuja Estate, Abids, HYDERABAD-1

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE: AT R.R. DIST COURT, L.B. NAGAR TELANGANA
IN
O S NO.2216 OF 2022

Between:-
Bank of India,
Habisguda Branch, 4-7-21/A, Nacharam Main Road , Hyderabad-500076 Telangana State
...PLAINTIFF
AND
M/s. Gingers Court Family Restaurant & Bar and others ...DEFENDANTS

To,
1. M/s. Gingers Court Family Restaurant & Bar # 1-74/2, Guttala Begumpet, Hyderabad - 500045 Rep by its Prop. Alapati Chaitanya.
2.Mr. Katarla Bhaskar R/o. "A" Block, Flat No. 206 May Flower Heights, Mallapur Opp: Noma Function Hall Hyderabad - 500076
3. Mr.P.Kondal Reddy R/o.Villa No.261, Aparna Palm Meadows Gunlapochampally Road, Kompally Medchal – Malkajgiri Dist
...DEFENDANTS (1,3 and 4)

Please take notice that the above suit is filed for recovery of money towards loan advanced. The summons sent to your address were returned unserved. You are hereby called upon to appear in the court either personally or through Advocate on **22-01-2025 at 10.30 a.m** and file your objections if any. In default the matter will be decided ex-parte according to Law.

By order of court
K.Indira-Advocate
Cell.No.9492630859

IN THE COURT OF THE HONBLE IInd ADDL JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, At: Medchal
O.S.No.972 of 2024

BETWEEN:
Smt.Nalla Manjula & others
...Plaintiffs.
AND
The Tahasildar medchal-Malkajgiri District and All Concerned.
...Defendant.

The above named Plaintiffs have filed the above suit for Declaration to Declare them Plaintiffs as Legal Heirs of Late Nalla Chandra Shekar. before this Hon'ble court. Please take notice that the above suit is posted on Date: 14-01-2025 at 10:30 a.m. before this Hon'ble court for appearance of interested parties if any along with written statement and supporting documents failing which the matter will be heard and decided according to law.

//BY ORDER OF THE COURT //
S.KAMALAKAR
ADVOCATE
Asst.Govt.Pleader
Plot No.37. Beside HDFC Bank Green Park Circle, Hyd-500 067. TS. Cell: 98483 62904

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE : AT BHONGIR
I.A.NO. 283 of 2023
IN
I.A.NO. 281 of 2016
IN
O.S.NO. 125 OF 2012

BETWEEN:
GUMMI RAMREDDY & OTHERS
.... Petitioners / Petitioners/ Plaintiffs
AND
KANDAGATLA YADI REDDY & Others
.... Respondents/ Respondents/ Defendants

Notice

To,
(R-13) Babu Mogulla Surya Praksh S/o. Venkata Swamy, aged 60 years, Occ: Employee, R/o. H.No. 16-9-794, Old Malakpet, Hyderabad.

Please take notice that the above named Petitioners filed the suit for DECLARATION OF TITLE AND RECOVERY OF POSSESSION on the File of Honble Prl.District Judge, At Bhongir and the above said IA for section 5 of Limitation ACT is posted to **06-01-2025** for your appearance. In spite of this notice if you the above named **Respondents No. 13** fails to appear before the above said court on **06-01-2025 at 10:30 A.M** either in person or through an advocate in case of your absence on the said date and time before the said court, the matter will be decided as set exparte.

(By order of the Hon'ble court)
M. RAVI KUMAR
Advocate
H.No. Plot No. 82 & 83, Road No.1,
Sri Venkateshwara Colony,
Hasthinapuram Central,
RANGAREDDY Dist
Cell No. 9440140870

IN THE COURT OF HON'BLE XI ADDITONAL CHIEF JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD
O.S No. 417 OF 2019

Between:
K. Srinivas Rao ...Plaintiff
AND
K. Kishan Rao died per Lrs & others ...Defendants

To,
P. Neelaveni, W/o. P. Tirupathi Rao, D/o. Late K. Kishan Rao, Aged about 55 years, Occ: Household, R/o. Plot No. 83, Narayanadri Nilayam, Shanti Nagar, Kukatpally, Hyderabad ... Defendant No. 9

Take notice that the above Suit is filed against you and others for cancellation of sale deed, Injunction etc is posted for your appearance on **23-01-2025** at 10:30 a.m. You are therefore hereby directed to enter appearance on the said date of hearing either in person or through your counsel duly instructed on the said date of hearing, failing which the matter would be heard and determined in accordance with law.

Issued under the orders of the Court on this the 12th day of December 2024 at Hyderabad
G.ARUN
Advocate
204 & 205, 4-1-969/7 & 470, Second Floor, "Pushp", Ahuja Estate, Abids, Hyd-500001.

IN THE COURT OF HON'BLE XI ADDITONAL CHIEF JUDGE; CITY CIVIL COURT AT HYDERABAD
I.A. No. 259 OF 2021
IN
O.S No. 32 OF 2021

Between:
K. Srinivas Rao AND ...Petitioner/Plaintiff
K. Kishan Rao died per Lrs & others ...Respondents/Defendants

To,
P. Neelaveni, W/o. P. Tirupathi Rao, D/o. Late K. Kishan Rao, Aged about 55 years, Occ: Household, R/o. Plot No. 83, Narayanadri Nilayam, Shanti Nagar, Kukatpally, Hyderabad ...Respondent No.6/ Defendant No. 6

Take notice that the above Suit is filed against you and others for Injunction restraining them from interfering with the peaceful possession in respect of Petition schedule property is posted for your appearance on **23-01-2025** at 10:30 a.m. You are therefore hereby directed to enter appearance on the said date of hearing either in person or through your counsel duly instructed on the said date of hearing, failing which the matter would be heard and determined in accordance with law.

Issued under the orders of the Court on this the 12th day of December 2024 at Hyderabad
G.ARUN
Advocate
204 & 205, 4-1-969/7 & 470, Second Floor, "Pushp", Ahuja Estate, Abids, Hyd-500001.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి : బాపట్ల గారి కోర్టులో
ఐ.ఎ.నెం. 201/2024
ఇన్
ఓ.యస్.నెం.140/2018

తిమ్మరాజు యాదగిరి లక్ష్మీ నరసింహారావు మరొకరు ...పిటీషనర్స్/వాదులు
మరియు
ఆరెమంద హనుమంతరావు (డైడ్) మరియు 7 గురు ...రెస్పాండెంట్స్

టు
1.శ్రీ వల్లూరు సమీర్ కుమార్, S/o లేటు వి.యల్.యస్.ఆర్ శర్మ,
2.శ్రీ వల్లూరు కిరణ్ కుమార్, S/o లేటు వి.యల్.యస్.ఆర్ శర్మ,
ఉభయుల చిరునామా:
ఫ్లాట్ నెం.18, డోర్ నెం.12-1-320/18, యఫ్.అర్./1, ఆనంద నగర్, రోడ్డు నెం.4/3ఎ బండ్లగూడ, నాగోలు, హైదరాబాదు, తెలంగాణ రాష్ట్రము.

పై నంబరు పిటీషన్ లోని పిటీషనర్స్ / వాదులు, 7 మరియు 8 రెస్పాండెంట్స్ అయిన మిమ్ములను చనిపోయిన 4 ప్రతివాది యొక్క వారసులుగా పై నంబరు గల దావాలో చేర్చుటలో జరిగిన 942 రోజుల ఆలస్యాన్ని మన్నించమని సెక్షన్. 5 లిమిటేషన్ చట్టము క్రింద పిటీషన్ దాఖలా చేయగా సదరు పిటీషన్ లోని 7 మరియు 8 రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారు అనేక పర్యాయాలు పిటీషన్ తాలుకు నోటీసులు పంపినప్పటికిన్నీ మీరు కావాలనే దురుద్దేశ పూర్వకముగా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు 7 మరియు 8 రెస్పాండెంట్స్ అయిన మీకు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు జారీ చేయమని ఆదేశించియున్నందున ది.24-01-2025 న పైన తెలిపిన కోర్టులో మీ హాజరు నిమిత్తం పై నంబరు పిటీషన్/దావా వాయిదా కలదు. కావున మీరు ది. 24-01-2025న ఉదయం 10.30 గం॥లకు పై తెల్పిన కోర్టులో మీరు స్వయముగా గాని లేదా మీ తరపున న్యాయవాది ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యంతరములు/ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. అలా హాజరు కాని యెడల శ్రీ కోర్టు వారు సదరు పిటీషన్/ దావాను మీ పరోక్షంలో తీర్మానించబడునని ఈ నోటీసును పత్రికా ప్రకటన ద్వారా మీకు తెల్పడమైనది.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
వాయిదా తేది : 24-01-2025
యం.పి.అర్. విఠల్ ప్రసాద్,
అడ్వకేటు మరియు నోటరీ
పొన్నూరు,
సెల్ నెం.9177712187

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE: TIRUPATI
O.S.No. 147/2023

A.Muni Theja ...Plaintiff
V/s
Gali Pushpanjali and 4 others ...Defendants

Summons To Defendant No.3
Penugonda Sarada, W/o P.Srinivasa Rao, R/o No.4-2-176, Gayathrinagar colony, Bandlaguda Jagir, Hyderabad

Please take notice that the above suit i.e., O.S.No.147/2023 is posted to 20-01-2025 for your appearance. You are therefore directed by the above said Hon'ble Court to attend on **20-01-2025** at 10:30A.M and represent the matter either in person (or) through your advocate. Failing which the matter will be decided exparte. By order of the Court.

L.Madhusudhan Reddy
Advocate - Tirupati
Cell: 9848175467.

ఒంగోలు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
(Before The motar accidents claimes Tribunal, Ongole)
MVOP 154/2023

కోవి యశ్వంత్ ... పిటిషనరు
మరియు
పి ప్రవీణ్ వగైరాలు .... రెస్పాండెంట్లు

ప్రకటన

To,
R1)పి.ప్రవీణ్ S/O కోటేశ్వరరావు,
R/O:D.NO 2-3-331,శ్రీనగర్ కాలనీ, నాగోలు, హైదరాబాదు, సరూర్ నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
R2)పూజారి జ్యోతిర్మయి W/O GBG Tilak R/o flat No 402,రాధాకృష్ణ అపార్ట్ మెంట్స్, ఆనంద నగర్ రోడ్డు, నెంబర్-2, బండ్లగూడ, నాగోలు, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.

పై నంబరు MVOP లో కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను ముట్టనం దున, కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం తేది 03-01-2025 కి వాయిదా వేసినారు. తేది 03-01-2025 న ఉదయం 10.30 గంటలకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరుపడి మీ ఆక్షేపణలు తెలియజేయగలరు లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

కోర్టు వారి అనుమతితో
ఒంగోలు
తేది 23.12.2024

ఇట్లు
ఎం గంగాధర రావు
కే శివప్రసాదరావు
వాది తరపు అడ్వకేట్లు ,ఒంగోలు.
సెల్ 9963671995

IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE AT SANGAREDDY
EP. NO. 2 OF 2023
IN
O.S.NO. 152 OF 2018

Between :
S.Savitri
... Decree Holder/Plaintiff
AND
Vidavaluru Mohan Rao &Another
...JDR'S/Defendants

To,
1 Sri Vidavaluru Mohan Rao S/o. V.Pattabhi Ramaiah,Aged about 69 years, Occ:Business,R/o. Plot no.10, Srinivasa Colony, Manikonda, Hyderabad.
2. Sri Vidavaluru Lavanya W/o. V.Mohan Rao,Aged about 62 years, Occ: Business,R/o. Plot no.10, Srinivasa Colony, Manikonda, Hyderabad.

NOTICE

Take notice that my client S.Savitri filed the above EP against you before the Hon'ble II Addl. Senior Civil Judge, At: Sangareddy. The above case is posted on 09-01-2025 for your appearance. On that day you may appear before Hon'ble Senior Civil Judge, At: Sangareddy, by 10.30 A.M. either in person or through advocate failing which the case will be decided in your absence.

// BY ORDER OF THE COURT//
P.NARENDER REDDY,
J.MADHAVI,
ADVOCATES
SANGAREDDY
Mobile: 7093056659.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి : బాపట్ల గారి కోర్టులో
ఐ.ఎ.నెం. 202/2024
ఇన్
ఓ.యస్.నెం.140/201

తిమ్మరాజు యాదగిరి లక్ష్మీ నరసింహారావు మరియు మరొకరు ...పిటీషనర్స్/వాదులు
మరియు
ఆరెమంద హనుమంతరావు (డైడ్) మరియు 7 గురు ...రెస్పాండెంట్స్

టు
1.శ్రీ వల్లూరు సమీర్ కుమార్, S/o.లేటు వి.యల్.యస్.ఆర్ శర్మ,
2.శ్రీ వల్లూరు కిరణ్ కుమార్, S/o.లేటు వి.యల్.యస్.ఆర్ శర్మ,
ఉభయుల చిరునామా:
ఫ్లాట్ నెం.18, డోర్ నెం.12-1-320/18, యఫ్.అర్./1, ఆనంద నగర్, రోడ్డు నెం.4/3ఎ బండ్లగూడ, నాగోలు, హైదరాబాదు, తెలంగాణ రాష్ట్రము.

పై నంబరు పిటీషన్ లోని పిటీషనర్స్/వాదులు, 7 మరియు 8 రెస్పాండెంట్స్ అయిన మిమ్ములను చనిపోయిన 4 ప్రతివాది యొక్క వారసులుగా పై నంబరు గల దావాలో చేర్చుటలో జరిగిన ఎబేట్మెంట్ ను రద్దు చేయమని ఆర్డర్.22 రూల్. 9 సి.పి.సి క్రింద పిటీషన్ దాఖలా చేయగా సదరు పిటీషన్ లోని 7 మరియు 8 రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారు అనేక పర్యాయాలు పిటీషన్ తాలుకు నోటీసులు పంపినప్పటికిన్నీ మీరు కావాలనే దురుద్దేశ పూర్వకముగా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు 7 మరియు 8 రెస్పాండెంట్స్ అయిన మీకు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు జారీ చేయమని ఆదేశించియున్నందున ది.24-01-2025 న పైన తెలిపిన కోర్టులో మీ హాజరు నిమిత్తం పై నంబరు పిటీషన్/దావా వాయిదా కలదు. కావున మీరు ది.24-01-2025న ఉదయం 10.30 గం॥లకు పై తెల్పిన కోర్టులో మీరు స్వయముగా గాని లేదా మీ తరపున న్యాయవాది ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యంతరములు /ఆక్షేపణలు తెలుపుకోవలసినది. అలా హాజరు కాని యెడల శ్రీ కోర్టు వారు సదరు పిటీషన్/ దావాను మీ పరోక్షంలో తీర్మానించబడునని ఈ నోటీసును పత్రికా ప్రకటన ద్వారా మీకు తెల్పడమైనది.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
వాయిదా తేది : 24-01-2025
యం.పి.అర్. విఠల్ ప్రసాద్,
అడ్వకేటు మరియు నోటరీ
పొన్నూరు,
సెల్ నెం.9177712187

IN THE COURT OF THE HON'BLE V ADDL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT : L.B. NAGAR
I.A No. 833 OF 2024
IN
O.S. No. 116 of 2014

Between:-
P. Babuji and others
.....Petitioners/Plaintiffs
AND
Smt. P. Laxmi Bai and Others.
...Respondents/Defendants

To,
R-1. Smt. P. Laxmi Bai W/o Late Tukaram, Aged about 67 years, Occ: Housewife,
R2. P. Ajay S/o Late Tukaram, Aged about 31 years, Occ: Pvt. Employee,Both are R/o 4-2-30/1, Lampura Cement Road,Nalgonda District-508001.
R3. Indrapati Pakira S/o Late Agaiah, Aged about 67 years, Occ: Agriculture,R4. Indrapati Narsimha S/o Late Agaiah, Aged about 61 years, Occ: Agriculture,R/o Thondpally Village, Shamshabad Municipality, Ranga Reddy District
R6. S. Gangadhar Reddy S/o S. Chenchi Reddy,Aged about 59 years, Occ:Agriculture,R/o Muchumarri Village, Pagidyala Mandal, Kurnool District, A.P.

Please take the notice that the above named Plaintiffs have filed a suit for Partition and Separate Possession against you and others in respect of suit schedule property along with I.A No.833 of 2024 and the same is posted to **30-12-2024** at 10:30am for your appearance before the above said court hence you are hereby directed to be present before the above mentioned court at 10:30am on the above said date either personally or through your counsel duly authorized, failing which the matter will be decided in your absence.

BY ORDER OF THE COURT
Date: 24-12-2024
S. Srinivas
Advocate
H.No. 23-72/2/1,
Madhura Nagar,Shamshabad,
Ranga Reddy District.
Cell: 9848333864.

IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD
O.S.No. 1365 OF 2024

BETWEEN:
IDBI Bank Ltd
Kachiguda Branch,
Hyderabad.
Rep by its Ass General Manager ...Plaintiff
AND
M/s.M.A.Marketing and another ...Defendants

To
1. M/s M A Marketing,
rep by its proprietor
Shri Aashish Jain,
S/o Shri Subhash Jain
H No. 3/4/91, Lingampally,
Kachiguda, Opp:Raghavendra Swamy temple,
Hyderabad-500027
2. Mr.Aashish Jain,
S/o Shri Subhash Jain
H No. 3/4/91, Lingampally,
Kachiguda, Opp:Raghavendra Swamy temple,
Hyderabad-500027
also at
Mr.Aashish Jain,
S/o Shri Subhash Jain.
H No.3-4-220, Flat No. 101,
Uma Residency
Baghlingampally, Near Jain Temple, Kachiguda,
Hyderabad-500027
(Defendant No.1&2)

Please take notice that the above suit filed against you for recovery of money **Rs. 11,77,065.50** is posted to **28-01-2025** for your appearance at 10.30 A.M. You can appear either in person. or through an advocate before the said court on the said date, failing which, the matter will be decided exparte.

(By Court Order)
(SRINIVAS CHITTURU)
ADVOCATE.
3-4-533, BARKAT PURA
HYDERABAD 500 027
COUNSEL FOR PLAINTIFF.
Date: 23-12-2024

LOST OF DOCUMENTS

I, KHAKER,M/O YELLAMMA House No.2-4-520/18, kachiguda hyd, Telangana State.Kachiguda to Barkathpura travaling by auto along with the Original Registered Link Document No.1183/1990, Plot No. 424 Survey No 1088, 1115, 1116.document which was missing, I searched all the places, but could not trace

---

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE:RANGA REDDY DISTRICT: AT: HAYATHNAGAR
O.S.NO.908 OF 2024

BETWEEN :-
Smt. Kethavathu Mallepuvu
...PLAINTIFFS
AND
TO WHOM EVER IT MAY CONCERN AND ANOTHER
...DEFENDANTS

To
ALL CONCERNED

NOTICE

Please take notice that the above-named Plaintiff have filed the above suit for declaration to declare the plaintiff as the legal heir of LATE KETHAVATH MANGLA. The above suit is posted on 07/01/2025 for your objection if any. So if any person(s) have got any objection or claim over the said matter may appear in person or through counsel on 07/01/2025 at 10.30 a.m. before said Hon'ble Court, failing which the above matter will be disposed off in accordance with law.

(By order of the Court)
L.SANTOSH KUMAR
ADVOCATE
COUNSEL FOR THE PLAINTIFF
R/o.Hyderabad
Cell. No.9490559795

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి : బాపట్ల గారి కోర్టులో
ఐ.ఎ.నెం. 203/2024
ఇన్
ఓ.యస్.నెం.140/2018

తిమ్మరాజు యాదగిరి లక్ష్మీ నరసింహారావు మరియు మరొకరు ...పిటీషనర్స్/వాదులు
మరియు
ఆరెమంద హనుమంతరావు (డైడ్) 7గురు ...రెస్పాండెంట్స్

టు
1.శ్రీ వల్లూరు సమీర్ కుమార్, S/o.లేటు వి.యల్.యస్.ఆర్ శర్మ,
2.శ్రీ వల్లూరు కిరణ్ కుమార్, S/o.లేటు వి.యల్.యస్.ఆర్ శర్మ,
ఉభయుల చిరునామా:
ఫ్లాట్ నెం.18, డోర్ నెం.12-1-320/18, యఫ్.అర్./1, ఆనంద నగర్, రోడ్డు నెం.4/3ఎ బండ్లగూడ, నాగోలు, హైదరాబాదు, తెలంగాణ రాష్ట్రము.

పై నంబరు పిటీషన్ లోని పిటీషనర్స్/వాదులు, 7 మరియు 8 రెస్పాండెంట్స్ అయిన మిమ్ములను చనిపోయిన 4 ప్రతివాది యొక్క వారసులుగా పై నంబరు గల దావాలో చేర్చమని ఆర్డర్.22 రూల 4 సి.పి.సి క్రింద పిటీషన్ దాఖలా చేయగా సదరు పిటీషన్ లోని 7 మరియు 8 రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారు అనేక పర్యాయాలు పిటీషన్ తాలుకు నోటీసులు పంపినప్పటికిన్నీ మీరు కావాలనే దురుద్దేశపూర్వకముగా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు 7 మరియు 8 రెస్పాండెంట్స్ అయిన మీకు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు జారీ చేయమని ఆదేశించియున్నందున ది.24-01-2025 న పైన తెలిపిన కోర్టులో మీ హాజరు నిమిత్తం పై నంబరు పిటీషన్/దావా వాయిదా కలదు. కావున మీరు ది.24-01-2025న ఉదయం 10.30 గం॥లకు పై తెల్పిన కోర్టులో మీరు స్వయముగా గాని లేదా మీ తరపున న్యాయవాది ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యంతరములు/ఆక్షేపణలు తెలుపుకోవలసినది. అలా హాజరు కాని యెడల శ్రీ కోర్టు వారు సదరు పిటీషన్/ దావాను మీ పరోక్షంలో తీర్మానించబడునని ఈ నోటీసును పత్రికా ప్రకటన ద్వారా మీకు తెల్పడమైనది.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
వాయిదా తేది : 24-01-2025
యం.పి.అర్. విఠల్ ప్రసాద్,
అడ్వకేటు మరియు నోటరీ
పొన్నూరు,
సెల్ నెం.9177712187

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
I.A.No.1535 OF 2023
IN
OS.NO.307 of 2014

Between:
1.Sri.Yellamati Rajkumar S/o Yellamati Devadanam, Aged 73 yrs, R/o flat No.401, Udaya's Surya Nest, Street No.8, Gandhinagar, Hyderabad and representing Defendant-3
...Petitioner/Defendant 2&3
AND
1.Sri Grandhi Satish S/o.G.Rama Rao, Hindu, aged about 35yrs. R/o.1883 Agnew Road, Unit 245, Santa Clara CA 95054 USA rep by his GPA Holder Sri G. Rama Rao, & 7 others ....Respondents

NOTICE

To,
Shri S.Damodar Reddy s/o Sri S. Nagi Reddy, Age 47years, Occ: Business, R/o Flat No. 301, La Manison Infra, Spring Field Colony, Suchitra Junction, Jeedimetla, Medchal Malkajgiri District 500 067, T.S
....Respondents No.5/Proposed party Defendant

Whereas the Petitioners No 2 & 3, filed I.A.No.1535 of 2023 in O.S. NO.307 OF 2014 under Order 1 Rule 10 of C.P.C on the file of Honourable III Additional Chief Judge, City Civil Court, Hyderabad to implead you as Respondent No.5/Proposed Party Defendant in the above suit as you are the Vendee for Registered Doc.No. 5240/22 dt 2-11-2022 for the suit schedule property Flat No.401, Udaya's Surya Nest, Street No.8, Gandhinagar, Hyderabad which is in possession of these Petitioners and you have deposited the said title deeds under Registered.Doc No.5241/22 dated 2-11-2022 in M/s. Kakatiya Co-Operative Urban Bank Limited, and Registered Document Sale Deed No. 1124/ 2023 dt: 13.03.2023 in which you are Vendor, brought into existence these documents to create cloud on the suit schedule property while O.S.No.599/12 and O.S.498/16 and O.S.NO.307/2014 are pending on the file of the Honourable III Additional Chief Judge, City Civil Court, Hyderabad and you are necessary party to adjudicate this suit on merits. Please take notice to appear in the court of the Hon'ble III Additional Chief Judge, City Civil Court at Hyderabad and file counter on 30-12-2024, 10-30 A.M in the above matter and in default of your appearance in person or through counsel, otherwise the case will be heard and determined in your absence by the court

// By Order of the Court//
Ms.G Sudha,
Advocate
H.No.10-3-16/2,
Humayun Nagar, Hyderabad.
Mobile No.: 99858 04288
Counsel for Petitioner

IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL
O.S.NO.907 OF 2024

BETWEEN :
PEDDANNOLA. YADAMMA & 3 OTHERS
...PLAINTIFFS
AND
1.THE TAHSILDAR (M.R.O), Gandi Mysamma-Dundigal Mandal, Medchal-Malkajgiri District.
2.ALL CONCERNED
...DEFENDANTS

TO,
ALL CONCERNED(D2)

NOTICE

Whereas, the above-named plaintiffs have instituted above said suit for declaration to declare plaintiffs as legal heirs of the Late. Chintkindi Chittaiah @ Borompally Chittaiah @ Borum Chittaiah. The Hon'ble PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL, was pleased to take up the matter and have directed us to publish the notice against the Defendant No.2 herein. Any concerned Authority or office or persons or person, having any objection with regard to the above-mentioned suit or against the Plaintiffs claim herein are requested to raise the same appearing before the Hon'ble Court on the next date of hearing

The next date of hearing is fixed on 21-01-2025 at 10:30 am. In the event of your absence, the case will be decided, as per law.

//BY THE ORDER OF THE COURT//
Sd/-
RAJASHEKAR THALLAPALLY,
Advocate,
Office Address: DE JURE CHAMBERS LAW FIRM,
2-2-1105/37/E, Opp Lane of Vishwakarma Timber Mart,
Tilaknagar, Amberpet
Hyderabad-44 &

PUBLIC NOTICE

The General Public are hereby informed that, my client namely **Sri Choulapalli Chandra Shekar Reddy, S/o Narayan Reddy,** R/o. H No. 3-12,Charla Ananthareddy Guda, Veerlapallly, Kothur Mandal, Mahabubnagar District – 509325 had agreement of sale dated 02-12-2024 with one Boddu Ravi Kiran S/o. B. Satyanarayana, R/o Flat No. 403, 4th Floor, Krishna Manasa Emrald, Haripuri Colony, Kothapet, Saroornagar, Ranga Reddy District in respect of three plots i.e. Plot No. 19 admeasuring 177 Sq.Yds,Plot No. 21 admeasuring 306 Sq.Yds in Survey No. 210/AA, 211/AA, 212/AA,213/AA, and Plot No. 56, admeasuring 180 Sq.Yds in Survey No. 210/AA,AA, E,AA, 211/EE2/2, AA,AA,AA, 212/E4/1,E/2,E4/2 AA, AA, E,AA and 213/E/A,AA,AA, total admeasuring 669 Sq.Yds situated at Kongarakalan Village, Ibrahim patnam Mandal, Ranga Reddy District and my also paid part sale consideration to said Vendor. That said vendor of my client namely Boddu Ravi Kiran by is trying to alienate the above said plot in favour of third parties by suppressing the existing agreement of sale dated 02-12-2024 and in this regard my client also intending to initiate necessary legal action against his vendor.

Hence, the general public are hereby warned that, NOT TO DEAL with above said Boddu Ravi Kiran in respect of above said open PLOTS in any manner, inspite of this public notice, if any person(s) deals with the same, they are doing with their own risk.

M/s. Nallagati Rambabu,
Advocates,
Office at H No. 8-2-103/9/4,
Plot No. 5, Road No. 14,
Shakthinagar,Chintalkunta,
L.B.Nagar,Hyderabad – 500074
Cell : 9949258012

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE: CITY CIVL COURT: AT: HYDERABAD
A.S.S.R.No.11982 OF 2024

Between :-
1.G.Kalavathi W/o.Late Venkata Swamy, aged about 71 years, R/o.H.No. 3-6-188/43, Mutyalabagh, Hyderguda, Hyderabad 29. (Died during pendancy of the suit. Legal Representatives on record)
2.G.Vinay Kumar S/o.late Venkata Swamy, aged about 49 years, Occ: Business, R/o. 3-6-188/43, Mutyalabagh, Hyderguda, Hyd
...Petitioner/Appellant
AND
1.G.Vijay Kumar S/o. late Venkata Swamy, aged about 63 years, Occ: Central Govt. Employee, R/o.3-6-188/43, Mutyalabagh, Hyderguda, Hyderabad. 29.
2.G.Shanti KumarS/o. lateVenkata Swamy, aged about 61yrs,Occ: Political Leader, R/o.3-6-188 /43, Mutyalabagh, Hyderguda, Hyd. 29
3.G.Anand Kumar S/o.lateVenkata Swamy, aged about 59 years, Occ:Driver, R/o.3-6-188/43, Mutyalabagh, Hyderguda, Hyd. 29
4.G.Kishore Kumar S/o.late Venkata Swamy, aged about 54yrs, Occ:Driver, R/o. 3-6-188/ 43, Mutyalabagh, Hyderguda, Hyderabad. 29.
5.G.Santosh Kumar S/o. late Venkata Swamy, aged about 51yrs, Occ: Driver, R/o.3-6-188/ 43, Mutyalabagh, Hyderguda, Hyderabad. 29.
...Respondents/Respondents

To,
1.G.Vijay Kumar S/o.late Venkata Swamy, aged about 63 years, Occ: Central Govt. Employee, R/o.3-6-188/43, Mutyalabagh, Hyderguda, Hyderabad. 29.
2.G.Shanti KumarS/o. late Venkata Swamy, aged about 61yrs, Occ: Political Leader, R/o. 3-6-188/43, Mutyalabagh,Hyderguda,Hyd-. 29.
3.G.Anand Kumar S/o.late Venkata Swamy, age59yrs, Occ: Driver, R/o.3-6-188/ 43, utyalabagh, Hyderguda, Hyd. 29.
4.G.Kishore Kumar S/o. late Venkata Swamy, aged about 54yrs, Occ: Driver, R/o.3-6-188/43 Mutyalabagh, Hyderguda, Hyd. 29
5.G.Santosh Kumar S/o. late Venkata Swamy, age 51yrs, Occ: Driver, R/o.3-6-188/4 3, Mutyala bagh, Hyderguda,Hyderabad. 29.
Sirs,
Please take notice that the above matter is posted to 29-01-2025 for your appearance before the Hon'ble Court at 10.30 am failing which the matter will be decided according to law.

// BY ORDER OF COURT //
A.MURALIDHAR REDDY
ADVOCATE.
NO.204, M.S.ARCADE,
BESIDES CHERMAS,
MALAKPET,
HYDERABAD.9948349969.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

- కాప్రా తహశీల్దార్ సుచరిత హెచ్చరిక



నవతెలంగాణ - జవహర్ నగర్

ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని కాప్రా తహశీల్దార్ సుచరిత హెచ్చరించారు. మంగళవారం జవహర్ నగర్ సర్వే నంబర్ 645, 427, 428 లలో నిర్మించిన అక్రమ నిర్మాణాలు రెవెన్యూ అధికారులు కూల్చివేయడానికి ప్రయత్నించగా రాపనోళ్ల రాజు, వడ్డెర శ్రీను, ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు అధికారుల విధులను అడ్డుకుని బెదిరించారని కాప్రా తహసీల్దార్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పిటిషన్ ఆధారంగా, క్రైమ్ నంబర్ 1496/2024, 329(3), 324(3), 221 3(5) దీచీూ, ఉ% సెక్షన్ 3 కింద పోలీసులు కేసు నమోదు చేశారు. జవహర్‌నగర్‌లోని డెంటల్ కళాశాల సమీపంలో ఉన్న 655 సర్వే నెంబర్ లో సుమారు 300 చదరపు గజాల విస్తీర్ణంలో అక్రమంగా నిర్మించిన గదిని కూల్చివేసేందుకు పోలీసులతో పాటు రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది ని వడ్డెర వెంకటేష్ తన అనుచరులతో కలిసి కూల్చివేత పనిని అడ్డుకొని, రెవెన్యూ సిబ్బందిని బెదిరించారని తహసీల్దార్ సుచరిత పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీస్ లు దర్యాప్తు చేస్తున్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తా

- టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ మేడ్చల్ నియోజక వర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ హామీనిచ్చారు. మంగళవారం మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ వద్ద ఉద్యోగులు వజ్రేష్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు నష్టం జరిగిందనీ, ఇప్పుడు పూడ్చుకునే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం పదేండ్లు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదే పూర్తయిందనీ, ఈ సమస్య ఆర్థిక వ్యవహారాలతో కూడుకున్నదనీ, త్వరలోనే పరిష్కారమవుతుందని హామీనిచ్చారు. తనతోపాటు నలుగురు వస్తే ఈ సమస్యను సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్దామని సూచించారు. సమస్య పరిష్కారంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీనిచ్చారు.

15వ రోజుకు సమ్మె

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మె 15వ రోజుకు చేరింది. మంగళవారం వినూత్న నిరసనలో భాగంగా ఉద్యోగులంతా భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా నిర్భయంగా ఉద్యమం చేయాలని జేఏసీ సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ సమగ్ర ఉద్యోగులు పాల్గొన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి



నవతెలంగాణ-శామిర్‌పేట

ఏఐసీసీ, టీపీసీసీ అదేశాల మేరకు పార్లమెంట్‌లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అంబేద్కర్ మీద చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా పదవి నుండి బర్తరఫ్ చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తూంకుంట మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్లకార్డ్స్‌తో నిరసన తెలిపారు. అనంతరం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గౌతం పోట్రును మర్యాదపూర్వకంగా కలిసి మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి , కూన శ్రీశైలం గౌడ్, ఉప్పల్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, జడ్పీ మాజీ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి ,గోగుల సరిత వెంకటేష్ ,తెలంగాణ రాష్ట్ర హాజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబ్ ఉద్దీన్ ,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎ,బి బ్లాక్ అధ్యక్షులు జిడిపల్లి వేణుగోపాల్ రెడ్డి,వేముల మహేష్ గౌడ్ ,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

పార్కు స్థలాల్లో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

- తాడూరి గగన్‌కుమార్
- అద్దె రూపంలో లబ్ది పొందుతున్న సంక్షేమ సంఘాలు
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-కాప్రా

పార్కు ఓపెన్ స్థలాలలో అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. అక్రమ కట్టడాల ద్వారా కాలనీ సంక్షేమ సంఘాలు అద్దె రూపంలో లబ్ధి పొందుతున్నాయన్నారు. వీరిపై స్థానిక ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. దీంతో పార్కు స్థలాలు, ఓపెన్ స్థలాలు భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాలని సమాజ సేవకులు చేస్తున్న ప్రయత్నం వృధా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాప్రా సర్కిల్ పరిధిలోని అనేక కాలనీల ఆవిర్భావం సందర్భంగా కాలనీ సామూహిక అవసరాల కోసం కేటాయించిన స్థలాలు దుర్వినియోగం అవుతున్నాయన్నారు. కాలనీ లే అవుట్ లలో భాగంగా కాలనీ సామూహిక అవసరాల కోసం కేటాయించిన పార్కులు, ప్లే గ్రౌండ్స్ ఇతర సౌకర్యాల కోసం స్థలాలు కాగితాలకే పరిమితమవుతున్నాయని అన్నారు. ఏదో ఒకరకంగా కాలనీ స్థలాలలో కట్టడాలు నిర్మిస్తూ కాలనీ సంక్షేమ సంఘాల ముసుగులో అక్రమంగా లబ్ధి పొందుతున్నారని ఆయన విమర్శించారు. ప్రజా ప్రతినిధులు ఎన్నికల సమయంలో స్లమ్, బస్తిలో ఉన్నా ప్రజల ఓట్ల కోసం ఎన్నో పాట్లు పడుతుంటారని, గెలిచిన తర్వాత స్లమ్, బస్తీలో అభివృద్ధి కన్నా రిజిస్ట్రేషన్ లే అవుట్ కాలనీలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. ప్రధాన కాలనీలలో మాత్రమే అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న ప్రజా ప్రతినిధులు స్లమ్‌లను, బస్తిలను వదిలివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిధులతో పలు కాలనీలు అభివృద్ధి పేరుతో పార్కులలో, ప్లే గ్రౌండ్స్‌లో నిర్మాణాలు చేసుకొని వాటిని అద్దెలకు ఇవ్వడం తద్వారా వచ్చే డబ్బులు కాలనీ సంక్షేమ అసోసియేషన్ ప్రతినిధులే వాడుకుంటున్నారని విమర్శించారు. ఇందులో భాగంగా ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని జైజవాన్ కాలనీలో ఉన్నటువంటి పది కమర్షియల్ షట్టర్ల ద్వారా దాదాపు నెలకు రూ.50 నుండి 60 వేలు, భవాని నగర్‌లో కమిటీ హాల్ ఒక కార్యక్రమానికి దాదాపు రూ. 10 వేలు, ఆ పక్కనే మూడు షెటర్లు దాదాపు నెలకు రూ. 30 వేలు, ఏఎస్ రావునగర్ ఓపెన్ గ్రౌండ్స్‌లో భారీ రేకుల షెడ్లు వేసి రూ. 2.50 లక్షలు దండుకుంటున్నారని విమర్శించారు. ఏఎస్ రావునగర్ లోని హెూమియో బాబా కమ్యూనిటీ హాల్ కు ఒక్క రోజుకు రూ.60 వేలు, కమలానగర్ కమిటీ హాల్ ఒకో కార్యక్రమానికి దాదాపు రూ.5 వేల అద్దెకు నడుస్తున్నాయని విమర్శించారు. ఒకవైపు ప్రజలు పన్ను చెల్లిస్తుంటే వాటి ద్వారా వచ్చే రాబడి కాలనీ సంక్షేమ సంఘాలు లబ్ధి పొందుతున్నాయన్నారు. కొన్ని కాలనీలలో ఈ నిధుల కోసమే హెూరాహెూరీ ఎన్నికలు జరుగుతాయన్నారు. కాలనీ సంక్షేమ సంఘాల ఆధీనంలో ఉన్న కట్టడాలను జిహెచ్‌ఎంసి స్వాధీనం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారని ఆయన తెలిపారు. మిగిలి ఉన్న కొన్ని పార్కులు, సామూహిక అవసరాల కోసం కేటాయించిన స్థలాలను కాపాడాలని ఆయన కోరారు.

శ్రీనివాస రామానుజన్ ఆశయాలను కొనసాగిద్దాం



డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ చైర్మెన్ కె.నవనీతరావు

నవతెలంగాణ - చర్లపల్లి

ప్రపంచంలో అత్యుత్తమ గణిత మేధావులలో ప్రఖ్యాతమైన, ప్రసిద్ధిగాంచిన భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని డీఎస్‌జీ స్కూల్ చైర్మెన్ కె.నవనీతరావు అన్నారు. జాతీయ గణిత దినోత్సవం మంగళవారం డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్‌లో గణితశాస్త్ర ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులచే స్వాగత నృత్యం చేశారు. 8వ తరగతి విద్యార్థిని శన్ముఖి రోజువారీ జీవితంలో గణితశాస్త్రం ప్రాముఖ్యతను ,గణితశాస్త్రంలో శ్రీనివాస్ రామానుజన్ సహకారంపై తన ఆలోచనలను వ్యక్త పరిచారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. అంతకుముందు సుమ మెనన్ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పించారు.

జీవితం గణిత శాస్త్రంతో ముడిపడి ఉంది : ప్రిన్సిపాల్ సుమమీనన్

మనజీవితం మొత్తం గణితశాస్త్రతో ముడిపడి ఉందనీ ప్రిన్సిపాల్ సుమమీనన్ అన్నారు. శ్రీనివాస రామానుజన్ గణిత అభివృద్ధికి చేసిన సేవలు, ఆయన పరిశోధన ఫలితాలను వివరించారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత స్థాయికి చేరాలని పిలుపునిచ్చారు.

విద్యార్థి అభివృద్ధికి బంగారు బాట వేయడమే లక్ష్యం
- డైరెక్టర్ కె.నవీన్ కుమార్

గణిత కార్యక్రమాలు నిర్వహించి, అందరు విద్యార్థులను పాల్గొనేట్లు చేసి, వారి అభివృద్ధికి బంగారుబాట వేయడమే లక్ష్యమని పాఠశాల డైరెక్టర్ కె.నవీన్ కుమార్ విద్యార్థులను ప్రోత్సహించి అభినందించారు. కేంబ్రిడ్జి యూనివర్సిటీ నుంచి 'బ్యాచ్‌లర్ ఆఫ్ సైన్స్ బై రీసెర్చి' అవార్డును అందుకున్న గొప్ప వ్యక్తి భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ అయ్యంగార్ అని కొనియడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిస్సిపాల్స్, కో ఆర్డినేటర్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ - చర్లపల్లి

ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన 160 (1 కోటి 60 లక్ష్యల) కల్యాణ లక్ష్మి మరియు షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయలతో తులం బంగారం ఇవ్వాలఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వాణీ రెడ్డి, కార్పొరేటర్లు శాంతి సాయిజెన్ శేఖర్ , పన్నాల దేవేందర్ రెడ్డి, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ , ప్రభుదాస్ ,రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ శుభాకాంక్షలు : కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ -చర్లపల్లి

క్రిస్మస్ పర్వదినాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్లకు శుభాకాంక్షలు తెలిపారు. జీసస్ జన్మదినాన్ని క్రైస్తవులు ఎంతో పవిత్రంగా భావిస్తారని అన్నారు. జీసస్ కరుణామయుడుగా, దయామయుడుగా అందరి ఆరాధనలు అందుకుంటున్నారన్నారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమా గుణం కలిగి ఉండటమే యేసుక్రీస్తు ప్రబోధించారని, దీనిని అనుసరించాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు.



ప్రభుత్వ పథకాలలో వికలాంగులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్‌రావును కలిసిన వికలాంగుల సంఘం అధ్యక్షులు మంద బిక్షపతి యాదవ్, ఉపాధ్యక్షులు సిందంనర్సింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళబాబు రావు, జనరల్ సెక్రటరీ కాసప్రవీణ్, జాయింట్ సెక్రటరీ సరిత, శివాని, ముషీరాబాద్ ప్రెసిడెంట్ సైదులు తదితరులున్నారు. నవతెలంగాణ-అంబర్‌పేట

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక


హైదరాబాద్

బుధవారం | డిసెంబర్ 25, 2024 | www.navatelangana.com

సబ్బని సంగ్రామ తెలంగాణ సాహితీ పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-ముషీరాబాద్

ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో సబ్బని లక్ష్మీ నారాయణ రచించిన సబ్బని సమగ్ర తెలంగాణ సాహిత్యం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంగిశెట్టి శ్రీనివాస్, కవి యాకూబ్, బోయినపల్లి హనుమంతరావు, సంకెపల్లి నాగేంద్రశర్మ, ప్రొఫెసర్ కోదండరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొ.కోదండరాం మాట్లాడుతూ.. ఇప్పటికీ తెలంగాణ కంటూ ఇప్పటివరకు ఒక సాంస్కృతిక విధానం రాలే.. ఆ సాంస్కృతిక విధానం ఎంతో అవసరం. గతంలో కొంతమంది పెద్దలు కలిసి ఆర్ట్ అసోసియేషన్, జననాట్యమండలి, అరుణోదయ ఏర్పాటు చేసి ఒక రూపం ఇచ్చి ముందుకు నడిపించే ప్రయత్నం చేశారు. తెలంగాణ కు



మళ్లీ ఇప్పుడు సాంస్కృతిక విధానాన్ని రూపకల్పన చేసుకుని ఒక ప్రజాస్వామ్య తెలంగాణ నిర్మాణానికి మనం కోరుకోవాలి. ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. సంగిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ సబ్బని లక్ష్మినారాయణ 2001 నుంచి 2104 వరకు రాసిన సాహిత్యం అంతా ఇందులో ఉంది. తెలంగాణపై రాసిన 12 పుస్తకాలను కలిపి సంకలనంగా వచ్చిన ఈ గ్రంథంలో చాలా విషయాలను చర్చించారన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహిత్యం మీద ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. విశిష్ట అతిథి బోయినపల్లి హనుమంతరావు మాట్లాడుతూ.. తెలంగాణ సాధనలో ఇక్కడి రచయితల పాత్ర ఎంత చాలా ఉంది. తెలంగాణ ఉద్యమాన్ని మరింతగా రికార్డు చేయాల్సిన అవసరముందన్నారు. ఇందులోని ప్రతి కవిత కూడా తెలంగాణ ఉద్యమాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.

జనవరి 8న చలో ఇందిరాపార్క్‌ను జయప్రదం చేయండి



- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్

నవతెలంగాణ-అంబర్‌పేట

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అంబంపేట లో జనవరి 8న ఇందిరా పార్క్ వద్ద జరిగే బీసీ విద్యార్థుల సమర శంఖారావం కరపత్రం బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నటువంటి సుమారుగా 4,500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు ఏ విధంగా అయితే స్కాలర్‌షిపులు విడుదల చేస్తున్నారో బీసీ విద్యార్థులకు కూడా ర్యాంకుతో సంబంధం లేకుండా పూర్తి ఫీజులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని బీసీ గురుకులకు, సంక్షేమ వసతి గృహాలలో సొంత భవనాలు నిర్మించాలని,మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రయివేట్ యూనివర్సిటీలలో రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. హైదరాబాదులో 10 ఎకరాలలో పూలే నాలెడ్జ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని అదేవిధంగా రాష్ట్రంలో నుండి అన్ని జిల్లాల బీసీ విద్యార్థి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి బీసీ విద్యార్థుల సమర శంఖారావాన్ని విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి అనంతుల సాయి గౌడ్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు శ్రీనివాస్, హరి, వెంకటేష్, ప్రసాద్, రమేష్, అనిల్, తదితరులున్నారు.

'డైవర్షన్ రాజకీయాలు సీఎం మానుకోవాలి'

- దళిత బహుజన జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలంగాణలోని గురుకుల విద్యా సంస్థల్లో విద్యార్థుల మరణాలకు స్పందించని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ సినీ హీరో అల్లు అర్జున్ విషయంపై డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని, వీటిని వెంటనే మానుకుని విద్యార్థులు, ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలని దళిత బహుజన పార్టీ (డీబీపీ) జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్ చేశారు. మంగళవారం హిమాయత్ నగర్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాల, కాలేజీల్లో ఫుడ్ పాయిజన్ తో చాలా మంది విద్యార్థులు చనిపోతున్న రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి, మంత్రులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. వారి నిర్లక్ష్యం వల్ల ఇప్పటి వరకు 48 మంది దళిత బిడ్డలు ప్రాణాలు కోల్పోయిన అసెంబ్లీలో ప్రస్తావన చేయకపోవడం దళితుల పట్ల కుల వివక్షతని ఆయన విమర్శించారు.ఈ మరణాలన్నీ ప్రభుత్వ హత్యలేనన్నారు. సంక్షేమ శాఖ అధికారులు పత్తా లేకుండా పోయారన్నారు.ఈ



మరణాలుపై జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ ఎస్సీ, ఎస్టీ, మహిళా కమిషన్లు వెంటనే తెలంగాణలోని అన్ని గురుకులాలను సందర్శించి విచారణ చేపట్టి దళిత విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న ఈ దారుణాలను ప్రజలకు కనిపించకుండా సినీ హీరో అల్లు అర్జున్, సంధ్య థియేటర్ ఘటనను తరచూ ప్రస్తావన చేస్తూ రాష్ట్ర ప్రజల దృష్టిని మరల్చడానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన మృతురాలు రేవతి కుటుంబానికి ప్రభుత్వం ఎలాంటి ఆదుకునే చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్న రేవతి కుమారుడు శ్రీతేజ్ ను పరామర్శించని సీఎం ఎ.రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. హైడ్రా కూల్చివేతలు, రైతుల ఆత్మహత్యలు, దళితులపై దాడులు జరుగుతున్న స్పందించకుండా కేవలం సినీ పరిశ్రమ వారిపై రాజకీయ విమర్శలు చేస్తూ ప్రజల సమస్యలు పరిష్కరించకుండా, ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు రాంచందర్, ఎం.ప్రవీణ్ కుమార్, సుబ్బారావు, నేతకానీ మహర్ కుల సంఘం అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తిని ఏపీ సీఎం గుర్తించడం అభినందనీయం



హైదరాబాద్‌లో సత్కరించిన ఎంపీలు

నవతెలంగాణ-అంబర్‌పేట

అన్ని వర్గాల ప్రజలకు పెందుర్తి వెంకటేష్ చేసిన సేవలకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గుర్తింపు ఇవ్వడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ నగరంలో జరిగిన కార్యక్రమంలో ఏపీ సీఎం కోఆర్డినేటర్‌గా నియమతులైన పెందుర్తి వెంకటేష్ అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి, ఓబీసీ మోర్చా నేషనల్ సోషల్ మీడియా మెంబర్ పెరిక సురేష్ , సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఏ రమేష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే పెందుర్తిని గుర్తించి కోఆర్డినేటర్‌గా నియమించడం పట్ల హర్షం వెలిబుచ్చారు. గత రెండు దశాబ్దాలుగా ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా పెందుర్తి వెంకటేష్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు.



అంబర్‌పేట మణికంఠ సేవా సమితిలో జూలూరి తిరుపతి గుప్తా గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

నవతెలంగాణ-అంబర్‌పేట



నవతెలంగాణ-ధూల్ పేట్

డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్‌పై అనుచిత వాఖ్యాలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, బీజేపీకి వ్యతిరేకంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పరమేశ్వరి సింగ్, కాంగ్రెస్ నాయకులు..

పత్మాస్ ప్రేయర్ హౌస్ ఆధ్వర్యంలో క్యారల్స్..



నవతెలంగాణ-ధూల్‌పేట్

చార్మినార్ నియోజక వర్గం, పురాణ పూల్, పెట్లా బుర్జ్ (ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్) పత్మాస్ ప్రేయర్ హౌస్ ఆధ్వర్యంలో క్యారల్స్ ఘనంగా నిర్వహించారు. సాయంకాల సమయంలో సంఘం గృహాలను, బహిరంగంగా క్రీస్తు పుట్టుక ప్రత్యేకతను పాటలతో, వాక్య ప్రకటనతో ప్రకటించారు. పురాణ పూల్, బహదూర్ పుర, బేల, చందూలాల్ భరాధరి, కిషన్‌బాగ్, కటేదాన్ దుర్గ నగర్, జల్‌పల్లి, అరం ఘర్, బాలా పూర్, జుమ్మెరత్ బజార్, ధూల్ పేట్, జియా గూడ తదితర ప్రాంతాలలో గత వారం రోజులుగా క్రిస్మస్ సందర్భంగా క్రీస్తు నామ సువార్త ప్రకటించామని సంఘ పెద్దలు బ్రదర్ తిమ్మోతి తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
బుధవారం | డిసెంబర్ 25, 2024 | www.navatelangana.com

అసాధ్యాన్ని సుసాధ్యం చేసేది విద్యార్థులే

- రాజధాని పాఠశాల కరస్పాండెంట్ యాద నరేంద్ర గుప్తా

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట.



ఏ రంగంలోనైనా అసాధ్యాన్ని సుసాధ్యం చేసే సత్తా విద్యార్థుల కే ఉంటుందని రాజధాని పాఠశాల కరస్పాండెంట్ యాద నరేంద్ర గుప్తా అన్నారు.జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని జగద్గిరిగుట్ట పరిధి పాపిరెడ్డినగర్ లో గల పాఠశాల క్యాంపస్ (గ్రౌండ్స్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణిత మేధావి శ్రీనివాసన్ రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకుంటూ నేటి విద్యార్థులు ఆ దిశగా చదువుకోవాలని సూచించారు.అనంతరం పాఠశాల క్యాంపస్ (గ్రౌండ్స్ లో విద్యార్థులు తయారుచేసిన గణిత ప్రదర్శనలు తిలకించి వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు యాద రేణుక గుప్త,యాద కార్తీక్ గుప్తా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఆర్‌ఎస్‌సీ ఇమేజీలను పరిశీలించిన హైడ్రా కమిషనర్

- లేక్ ప్రొటెక్షన్ కమిటీలో భాగస్వామ్యం కావాలంటూ పిలుపు

నవతెలంగాణ - సిటీ బ్యూరో



బాలానగర్‌లోని ఎన్‌ఆర్‌ఎస్‌సీ (నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్) కార్యాలయాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సందర్శించారు. ఎన్ ఆర్ ఎస్ సి డైరెక్టర్ ప్రకాష్ చౌహాన్ , డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్‌తో సమావేశమయ్యారు. దశాబ్దాల నాటి శాటిలైట్ ఇమేజీలను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. చెరువుల ఎఫ్‌టీఎల్ నిర్ధారణతో పాటు ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ఎన్ ఆర్ ఎస్ సి శాటిలైట్ ఇమేజీలు ప్రధాన పాత్ర పోషిస్తాయని కమిషనర్ తెలిపారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలను గుర్తించడమే కాకుండా, లోతట్టు ప్రాంతాలను, వరద ముప్పు ఉన్న ప్రాంతాలను గుర్తించేందుకు కూడా ఈ ఇమేజీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు వరదలు వచ్చినప్పుడు ఏ ప్రాంతాలు నీట మునిగాయి, వరద కాలువల ఉధృతి, చెరువుల పూర్తి స్థాయి నీటి నిలువ సామర్థ్యం ఇలా అన్ని కోణాల్లో అంచనా వేసి, భవిష్యత్తులో వరద ముప్పు లేకుండా జాగ్రత్తలు తీసుకోడానికి, తీసుకోవాల్సిన చర్యలకు ఈ ఇమేజీల పరిశీలన చేశామన్నారు. ఇప్పటికే సర్వే ఆఫ్ ఇండియా, సర్వే ఆఫ్ తెలంగాణ, గ్రామీణ మ్యాప్‌ల నుంచి సమాచారాన్ని సేకరించిన హైడ్రాకు ఎన్‌ఆర్‌ఎస్‌సి వద్ద ఉన్న హై రిజల్యూషన్ శాటిలైట్ ఇమేజీల ద్వారా మరింత స్పష్టమైన సమాచారం తెలుస్తుందన్నారు. ఎన్ ఆర్ ఎస్ సి శాటిలైట్ ఇమేజీలు ద్వారా చెరువులు, ప్రభుత్వ స్థలాలు, పార్కులు, రహదారులు, నాలాల ఆక్రమణలపై కచ్చితమైన సమాచారాన్ని సేకరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో 30వరకు ప్రత్యేక ప్రవేశాలు : డీఈవో రోహిణీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ కోర్సుల్లో ప్రత్యేక ప్రవేశాలు నిర్వహిస్తున్నట్టు హైదరాబాద్ డీఈవో ఆర్.రోహిణీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24 నుంచి 30 వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోలేనివారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రవేశాల కోసం అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునని లేదా సంబంధిత మండల కేంద్రంలోని సమన్వయ కేంద్రంలో ఆధార్ కార్డుతో పాటు ఇతర సర్టిఫికెట్లతో సంప్రదించాలని డీఈవో తెలిపారు.

వివేకానంద పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ లో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఏసుప్రభు జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులు విభిన్న పాత్రలతో సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాన ఉపాధ్యాయులు మండవ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. క్రిస్మస్ అంటే ప్రేమను పంచటం, కలిసి ఉండటం, సంతోషంగా ఉండటం అన్నారు. ఈ పండుగ ఒక్క భారతదేశంలోనే కాకుండా ప్రపంచం మొత్తంగా కూడా ఘనంగా చేసుకుంటారన్నారు. క్రైస్తవులు చేసుకునే పండుగలో క్రిస్మస్ అత్యంత ప్రియమైనదని లాటిన్ భాషలో క్రిస్ట్ అనగా క్రీస్తు అని మాస్ అనగా ఆరాధన అని అంటే క్రీస్తును ఆరాధించి ఆయన కీర్తిస్తూ ఆనందించడమే క్రిస్మస్ అని అన్నారు. ఈ క్రిస్మస్ క్రైస్తవుల జీవితాల్లో వెలుగు నింపాలన్నారు. పాఠశాల కరెస్పాండెంట్ యం.సునీత,వైస్ ప్రిన్సిపాల్ లత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.

- బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి...

నవతెలంగాణ-బాలానగర్



ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటారని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధి వినాయక నగర్‌లో స్టామ్ వాటర్ డ్రైన్ పనులు పూర్తి కావస్తున్న తరుణంలో మంగళవారం జీహెచ్‌ఎంసీ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు డీఈ నిఖిల్ రెడ్డితో కలిసి కార్పొరేటర్ బాక్స్ డ్రైన్ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బాలానగర్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివద్ధి పరుస్తూ, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ముందు ఉంటానన్నారు. జరుగుతున్న అభివద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సునీల్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, కాంట్రాక్టర్ శివారెడ్డితో పాటు స్థానిక నాయకులు ఎర్రం చంద్రశేఖర్ గుప్తా, నర్రా దేవేందర్ రెడ్డి, మహ్మద్ సోఫీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో కార్మికుడు మృతి

నవతెలంగాణ-దుండిగల్



విద్యుద్ఘాతంతో కార్మికుడు మృతి చెందిన విషాద ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.. మల్లంపేట్ కేవిఆర్ వ్యాలీ లే అవుట్ కాలనీలో ప్రధాన రహదారిలో కమాన్ దర్వాజా కొద్దిరోజులుగా నిర్మాణం జరుగుతున్నది. సోమవారం 35 ఏండ్ల ఓ కార్మికుడు పనిచేస్తుండగా పక్కనున్న విద్యుత్ స్తంభం కరెంటు వైర్‌కు తగలడంతో విద్యుద్ఘాతంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురికి తరలించినట్టు దుండిగల్ పోలీసులు తెలిపారు. ఘటన జరిగి 24 గంటలు కావస్తున్నా నాయకులు విషయం బయటకు రాకుండా గోప్యంగా ఉంచడం కొసమెరుపు.

టీజీవో కేంద్ర సంఘం సాంస్కృతిక కార్యదర్శిగా కొటాజి

నవతెలంగాణ-సిటీబ్యూరో



తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల కేంద్ర సంఘానికి సాంస్కృతిక కార్యదర్శిగా హైదరాబాద్ జిల్లా డీటీడీవో కొటాజి ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం బీసీ సంక్షేమ శాఖ ఉద్యోగులు, టీజీవో నాయకులు జి.ఆశన్న, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఏడీ శ్రీరామ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్, కలెక్టర్ పీఏ వెంకట్ రెడ్డి, ఏబీసీడీవోలు నర్సింలు, సంజీవులు, డి.కృష్ణమాచారి, సీనియర్ అసిస్టెంట్ రామారావు, అకౌంటెంట్ శ్రీనివాస్, ఇతర సిబ్బంది కలిసి కొటాజిని ఘనంగా సన్మానించారు.

మనువాద ఆధిపత్య భావజాలాన్ని ఎదురించి పోరాడిన ధీరుడు పెరియార్

- టీపీవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మట్టే ప్రసన్న కుమార్

నవతెలంగాణ - బాలానగర్



బాలానగర్ లో తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ (టీపీవైఎఫ్) ఆధ్వర్యంలో ఇ.వి రామస్వామి పెరియార్ 51వ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో సంఘం ముఖ్య సలహా దారులు జగన్ పూలమాల వేసి ఘనా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మట్టే ప్రసన్న కుమార్ మాట్లాడుతూ అప్పటి మనువాద ఆధిపత్య భావజాలంతో 19వ శతాబ్దంలో కింది స్థాయి కులాలపై అణిచివేతలు అసమానతలు అన్నీఇన్నీ కావని, మనుషలను అసమాన విలువలతో వర్గీకరించి వారిని ఊరికి దూరంగా ఉంచేవారని తెలిపారు. ఇలాంటి సంఘటనలను చూసి చలించిన పెరియార్ అణిచి వేతకు గురవుతున్న ప్రజలను చేరదీసి వారికి అవగాహన కల్పించి తన ఉపన్యాసాలతో ఉత్సహపరుస్తూ మనువాద సిద్ధాంతంపై రాజీలేని పోరాటం చేసి మనిషిని మనిషిగా గౌరవించుకునే గొప్ప సమాజాన్ని నిర్మించిన సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ సందర్భంగా టీపీవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నర్సింగ్ రావు (చిట్టి) మాట్లాడుతూ నేటి యువత పెరియార్‌ను ఆదర్శంగా తీసుకోవాలని, అసమానతలు అణచివేతలేని సమ సమాజన్ని నిర్మించడమే పెరియార్‌కు ఇచ్చే అసలైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి అఖిల్, బాలానగర్ మండల కార్యదర్శి మల్లేష్, నాయకులు మోహన్ బాబు, సాయి కుమార్ తదతరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎస్‌డీ గ్రామర్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ - కూకట్‌పల్లి



ఎస్‌ఎస్‌డీ గ్రామర్ హైస్కూల్లో క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. క్రిస్మస్ పర్వదినమున క్రీస్తు జననమును విద్యార్థులు నాటక రూపంలో ప్రదర్శించారు. ప్రభువైన ఏసుని స్తుతిస్తూ వారి గానాలతో వీనుల విందు చేశారు. శాంతా క్లాస్ పిల్లలకు అనేక రకాల బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాలైన వినోద కార్యక్రమాల్లో పిల్లలు వారి ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ రవీందర్ రావు ,వారి సతీమణి సురభి దుర్గావాణి , చైర్మెన్ చెన్నమనేని స్రవంతి , ప్రిన్సిపల్ సురభి తేజస్విని, ఎకడమిక్ డీన్ మినాలిని,వైస్ ప్రిన్సిపల్ జయశ్రీ ,ఇన్చార్జెస్ ,స్టాఫ్ మరియు పేరెంట్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

బుధవారం | డిసెంబర్ 25, 2024 | www.navatelangana.com

మల్లాపూర్ ముద్ర పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

నవతెలంగాణ - చర్లపల్లి



తమ తప్పులను గ్రహించిన వారిని దేవుడు ఎల్లప్పుడూ క్షమిస్తాడని, ఏసుక్రీస్తు తన బోధనల ద్వారా సకల మానవాళి కి తెలియజేశాడని మల్లాపూర్ ముద్ర హై స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ గౌస్య మియా పేర్కొన్నారు. మంగళవారం పాఠశాలలోని చిన్నారులు శాంతాక్లాజ్, దేవకన్య ల వేషధారణలో అలరించి, క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు గురించి తెలిపారు. ఈ వేడుకల లో పాఠశాల కరెస్పాండంట్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో "క్రిస్మస్ " కిసాన్ దివాస్ సెలబ్రేషన్స్




నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో "క్రిస్మస్", కిసావ్ దివాస్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. టీవీఆర్ మోడల్ స్కూల్ అపురూప కాలనీ, సత్యవాణి విద్యా నికేతన్ ఎస్ ఆర్ నాయక్ నగర్ స్కూల్‌లలో టీవీఆర్ మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. క్రిస్మస్ పండగ సందర్భంగా సత్యవాణి విద్యానికేతన్‌లో కార్నివాల్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ టి కోటి రెడ్డి, ఫాదర్ ప్రభాకర్ ల చేతుల మీదుగా ప్రారంభించారు. రకరకాల స్నాక్స్ ఇంటి వంటతో సమానమైన ఆహార పదార్థాలను స్కూల్లోనే తయారు చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీ కోటిరెడ్డి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు : ఎమ్మెల్యే

నవతెలంగాణ - కూకట్ పల్లి



క్రిస్మస్ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, నియోజకవర్గం క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు ,ఆయన మాట్లాడుతూ, ప్రపంచానికి ప్రేమ తత్వాన్ని ప్రబోధించిన మహానుభావుడు ఏసుప్రభువు అని,ఆయన ప్రబోధించిన జీవన సూత్రాలకు అనుగుణంగా నడుచుకుంటే మహోన్నత వ్యక్తులుగా మారతామని అన్నారు.

క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి అనుసరణీయాలు



- **కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి అనుసరణీయాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాండ్‌లో కేపీహెచ్‌బీ కల్చర్ అసోసియేషన్, కాంగ్రెస్ కూకట్ పల్లి ఇన్‌చార్జి శేరి సతీష్ రెడ్డి, రాజేష్ గౌడ్ ల ఆధ్వర్యంలో 15వ సెమీ క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణతో పాటు కాంగ్రెస్ కూకట్ పల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ యేసు ప్రభువు అందరికీ ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా ఆర్గనైజ్ చేసినందుకు సతీష్ రెడ్డిని, చక్కగా తీర్చిదిద్దిన హే రేబో చర్చ్ పాస్టర్ స్టీఫెన్ లను అభినందించారు. బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. కేపీహెచ్‌బీ కల్చర్ అసోసియేషన్ సభ్యుడు రాజేష్ గౌడ్, పాస్టర్ శామ్యూల్ స్టీఫెన్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి సంజీవ రావు, మేకల మైకల్, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, పొన్నం రజిత, మారుతి, ఏఎంసీ వైస్ చైర్మెన్ ప్రకాష్ ముదిరాజ్, ఏఎంసీ మెంబర్ ఫణి కుమార్, కూకట్పల్లి క్రిస్టియన్ కోఆర్డినేటర్ క్రిస్టోఫర్, కూకట్ పల్లి, కేపీహెచ్ బీ క్రిస్టియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సునీల్, క్రిస్టియన్ కోఆర్డినేటర్ రవికుమార్, పాస్టర్ యేసు పాదం, సునీల్ యాదవ్, చున్ను పాషా ,రేష్మ, సంధ్య, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సలీం, జ్యోతి, శ్రీధర్ చారి, గిరి నాయుడు, రామకష్ణారెడ్డి, బాబురావు, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతోన్న హైదరాబాద్ పుస్తక మహోత్సవం













